RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 355, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 30 - మార్చి - 2026 , వెల రూ.5/-







# బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు

## బీఆర్ఎస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం

- దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారు
- దళిత నేత ప్రతిపక్ష నేతగా ఉండకూడదని బీఆర్ఎస్ కుట్ర చేసింది
- అప్పట్లో సీనియర్లను కాదని.. దళిత నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేతను చేసింది
- "వ్యక్తిగతంగా భట్టి విక్రమార్కను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు టార్గెట్ చేసి అవమానిస్తున్నారు

"రేవంత్ ముందు బీఆర్ఎస్ నేతల బెదిరింపులు నడవవు"



హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అప్పట్లో సీనియర్లను కాదని.. దళిత నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేతను చేసిందన్నారు. మిగతా.. 2లో



## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

- టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు
- రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకం
- నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉంది
- పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారు

ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపింది

అమరావతి: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మిగతా.. 2లో



## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

- సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది
- రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలి
- విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదు

## రెండు చోట్ల నుంచి బరిలోకి దిగుతున్న విజయ్

తన కారు డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన విజయ్



తమిళనాడు : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల్లో మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ మిగతా.. 2లో

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

- వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిది
- ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబి, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి
- ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనం



ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా.. 2లో



## కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

- సలహాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారింది
- కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా.. 2లో

## ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని

- తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు
- సామాన్యులను చట్టసభలకు పంపిన పార్టీ
- విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసింది
- ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ చేయలేకపోయారు



అమరావతి: తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసిందని చెప్పారు. ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ మిగతా.. 2లో

## అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు..

- అమిత్ షాతో వెంకయ్య కీలక చర్చ!



- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలి

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

- రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చ



- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు



## తెలుగుదేశం పార్టీని ఫినిష్ చేస్తామని ఎగిరెగిరి పడిన వాళ్లే, ఫినిష్ అయిపోయారు

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం... వారికి చంద్రబాబు, లోకేష్ ఆత్మీయ విందు
- పార్టీ కోసం కార్యకర్తలు చేసిన కృషి, త్యాగాలు మరువలేనివి
- తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ
- దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పార్టీ టీడీపీ

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

## 'కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా

- ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారు
- "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి
- చరిత్ర, వర్తమానం, భవిష్యత్ టీడీపీదే
- 'సూపర్ సిక్స్'తో సంక్షేమ పాలన
- పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి




అమరావతి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో మిగతా.. 2లో

## 'తల్లిదండ్రుల సంరక్షణ' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారు

- పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవట్లేదు
- వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చాం
- కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు



హైదరాబాద్: 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవట్లేదని మిగతా.. 2లో

# గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

మొదటి పేజీ తరువాయి

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీని ఫినిష్ చేస్తామని ఎగిరెగిరి పడిన వాళ్లే, ఫినిష్ అయిపోయారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా వేదికపైకి ఆహ్వానించి గౌరవించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీని ఫినిష్ చేస్తామని ఎగిరెగిరి పడిన వాళ్లే, ఫినిష్ అయిపోయారని అన్నారు. పార్టీ కోసం కార్యకర్తలు చేసిన కృషి, త్యాగాలు మరువలేనివని చెప్పారు. తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పార్టీ టీడీపీ అని అన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి అనేక రికార్డులు నెలకొల్పామని తెలిపారు. సామాన్యులను చట్టసభలకు పంపించిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అంతేకాకుండా టీడీపీ సీనియర్ కార్యకర్తలకు తమ నివాసంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆత్మీయ విందు ఇచ్చారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందిస్తుందన్న కార్యకర్తలను విందుకు ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలకు ఆత్మీయ విందు ఇవ్వడమే కాకుండా... వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితుల గురించి కూడా చంద్రబాబు, లోకేష్‌లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు అందజేయడంతో పాటుగా శాలువాతో సత్కరించారు.

# బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు: సీఎం రేవంత్

హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అప్పట్లో సీనియర్లను కాదని.. దళిత నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేతను చేసిందన్నారు. దళిత నేత ప్రతిపక్ష నేతగా ఉండకూడదని బీఆర్ఎస్ కుట్ర చేసిందని.. ఎమ్మెల్యేలను లాక్కుని ఆ హోదా రాకుండా చేశారని రేవంత్ ఆరోపించారు. శాసనసభలో సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "వ్యక్తిగతంగా భట్టి విక్రమార్కను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు టార్గెట్ చేసి అవమానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది దళితులకు అవకాశాలు ఇచ్చింది. దళితుడి ముందు కేసీఆర్ చేతులు కట్టుకుని నిలబడాలని గడ్డం ప్రసాద్‌కుమార్‌కు స్పీకర్‌గా అవకాశం కల్పించాం. దళితుడు స్పీకర్‌గా ఉన్నారని శాసనసభకు కేసీఆర్ రావడం లేదు. దళిత మంత్రిని అవమానించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారు. బంధువుల కంపెనీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని బెదిరించేందుకు ప్రయత్నిస్తున్నారు. గత 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై సీబీసీఐడీ విచారణ చేపడుతుంది. అక్రమాలపై ఆధారాలు ఉంటే బీఆర్ఎస్ నేతలు సీఐడీకి ఇవ్వాలి. మైనింగ్ శాఖలో జరిగిన అక్రమాలను వెలికి తీసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. హరీశ్‌రావు కారణంగా తాను ఇరుకున పడ్డానని కేటీఆర్ ఆగ్రహంగా ఉన్నారు. బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు. ఇక్కడ ఉన్నది రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క. రేవంత్ ముందు బీఆర్ఎస్ నేతల బెదిరింపులు నడవవు" అని రేవంత్ అన్నారు.

# 'తల్లిదండ్రుల సంరక్షణ' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

హైదరాబాద్: 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవట్లేదని చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్లు సభలో వెల్లడించారు. " వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతను సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి. తల్లిదండ్రులను చూసుకోలేనివారు సమాజంలో బతకడానికి వీల్లేదు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులకు కూడా చట్టం వర్తిస్తుంది." అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

అమరావతి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి పదవులు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈసారి వినూత్నంగా వేదికపై కార్యకర్తలను కూర్చోబెట్టి, సీనియర్ నేతలు సభికుల్లో కూర్చున్నారు. 'కార్యకర్తే అధినేత' అనే నినాదానికి ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు. భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. పార్టీ కోసం ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పనిచేసే పార్టీని బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలు, నేతలను గుర్తించే కీలక బాధ్యతను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు అప్పగిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ పార్టీ బ్రాండ్ నిలిపేలా ఆదర్శంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన ఏ పథకమైనా నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం. డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం" అని వివరించారు. పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలు, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాప్రయత్నం జరిగింది. 2019-24 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇప్పటి ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చంద్రయ్య అనే కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుని, ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

"సూపర్ సిక్స్"తో సంక్షేమ పాలన

2024 ఎన్నికల్లో బీజేపీ-జనసేనతో కలిసి చారిత్రక విజయం సాధించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలోనే ఎవరూ ఇవ్వని విధంగా రూ.4,000 సామాజిక పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలను అమలు చేస్తున్నాం. డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. చెప్పినట్లుగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, నిలబెట్టుకున్నాం. ఈ ఏడాది కూడా పెంచం, భవిష్యత్తులోనూ పెంచబోం" అని స్పష్టం చేశారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ సభలో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, పార్టీ కోసం కష్టపడిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై ఆసీనులను చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ నాయకులు సభికుల మధ్య కూర్చున్నారు. సభ నిర్వహణ బాధ్యతలను యువ నాయకురాలు కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ దీవుల నుంచి టీడీపీ నేతలు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అంతకుముందు, చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ బలోపేతానికి పునరంకితమవుతామని కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని

మొదటి పేజీ తరువాయి

ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ చేయలేకపోయారని.. ఇకపైనా చేయలేరన్నారు. తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "సమర్థంగా పనిచేసే కార్యకర్తలకే పార్టీలో గుర్తింపు ఉంటుంది. వారి త్యాగాలను విస్మరిస్తే చాలా ప్రమాదం. ఏ ఎన్నికలు జరిగినా.. తెదేపా గెలవాలి. ఈ విషయాన్ని కార్యకర్తలు, నేతలు గుర్తుంచుకోవాలి. అభివృద్ధి కొనసాగాలి. వైకుంఠపాళీ రాజకీయాలు ఇటు పార్టీకి.. అటు రాష్ట్రానికి చాలా నష్టం. ప్రతి విషయంలో తెదేపా బ్రాండ్ ఉండాలి. 2004లో తెదేపా గెలిచి ఉంటే తెలుగుజాతి, 2019లో విజయం సాధించి ఉంటే అమరావతి, రాష్ట్రం ఏ స్థాయికి వెళ్లేదో ఊహించుకోవాలి. రాజధాని కోసం రైతులు ఒక్క పైసా తీసుకోకుండా భూములు ఇచ్చారు. తెదేపాపై వారికున్న నమ్మకానికి అది నిదర్శనం. పెట్టుబడులకు రాష్ట్రం ఇప్పుడు గమ్యస్థానంగా మారింది. తెదేపా బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు.

సామాన్యులను చట్టసభలకు పంపిన పార్టీ

తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ ఇది. పేదలకు పట్టెడన్నం పెట్టాలని.. వాళ్లు గౌరవంగా బతకాలని ఎన్టీఆర్ అనేవారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి అనేక రికార్డులు నెలకొల్పాం. సామాన్యులను చట్టసభలకు పంపించిన పార్టీ మనది. రాష్ట్రాభివృద్ధికి దారి చూపించిన పార్టీ తెలుగుదేశం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఏనాడో రిజర్వేషన్లు కల్పించాం. మేం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు అనేక రాష్ట్రాలకు మోడల్‌గా మారాయి. డ్వాక్రా సంఘాలు.. అనేక రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచాయి. మేం చేసిన పనులతో హైదరాబాద్ అత్యంత నివాసయోగ్యమైన సిటీగా మారింది. హైదరాబాద్‌ను మించిన నగరంగా అమరావతి మారుతుంది. ఇక మూడు ముక్కలాట ఉండదు.. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని. అమరావతి వ్యతిరేక శక్తులను ఇక్కడకు రాకుండా చేయాలి. బీసీలు, ఎస్సీలు, ఎస్టీల జీవితాల్లో మార్పులు తెచ్చాం. మనం విజయాలనే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ చూశాం. ఎందరో కార్యకర్తలు ఆస్తులు పోగొట్టుకున్నారు.. త్యాగాలు చేశారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారి పిల్లల కోసం పాఠశాలలు పెట్టాం. హత్యలు, అరెస్టులు, అణచివేతలు.. ఇవేవీ మనల్ని అడ్డుకోలేవు. సమర్థంగా పని చేసే కార్యకర్తలకే గుర్తింపు ఉంటుంది. ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజా ప్రతినిధులు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వస్తున్నాయి. ప్రతి అంశంలో తెదేపా ఓ బ్రాండ్‌గా మారాలి. పార్టీ బలంగా మారాలి. పసుపు జెండా ఎగురుతూనే ఉండాలి" అని చంద్రబాబు అన్నారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన పలువురు కార్యకర్తలను సీఎం సత్కరించారు. ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైకాపా హయాంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి తగ్గలేదన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.. అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం చేసిన వ్యక్తి..ఎన్టీఆర్ అని అన్నారు. "తనదైన మార్కు పాలనతో రాష్ట్రాన్ని నడిపిస్తున్న వ్యక్తి సీబీఎన్. తెదేపాకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు. సీబీఎన్ ఇంటిపై, పార్టీ కార్యాలయంపై దాడికి దిగారు. చనిపోయిన కార్యకర్తల పిల్లల్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలకలు వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీ, రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని ఆయన చెప్పుకొంటున్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాం. పార్టీ కోసం త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకోవాలి" అని లోకేశ్ అన్నారు.

# కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

మొదటి పేజీ తరువాయి

శాసనసభలో సూటిగా ప్రశ్నించారు. ఈ అంశాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం వద్ద ప్రస్తావించాలని ఆయన సూచించారు. సలహాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. సభ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకరించాలని బీజేపీ సభ్యుడు వెంకటరమణారెడ్డి సూచించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా బీజేపీ నేతలందరూ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. వారి మాటలను నమ్మే మేము కేసును సీబీఐకి అప్పగించాం. కానీ నెలలు గడుస్తున్నా కేసీఆర్, హరీశ్‌రావులపై కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు" అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. ముందుగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన చురక అంటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. "మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని ప్రైవేట్ పరిశ్రమల యజమానులను హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు బెదిరించి 'ధరణి' పోర్టల్ ద్వారా వందల ఎకరాల భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఈ విషయంపై సభా సంఘం వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్, వెంకటరమణారెడ్డికి హరీశ్‌రావు నిజాయితీపరుడని నమ్మకం ఉంటే, ఈ విచారణకు అంగీకరించాలి," అని సవాల్ విసిరారు. మరోవైపు, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభను బీఆర్ఎస్ అడ్డుకోవడంపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి జరిగిన అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ప్రభుత్వమే విచారణకు ఆదేశించిన తర్వాత మళ్లీ సభా సంఘం అవసరం లేదని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# రెండు చోట్ల నుంచి బరిలోకి దిగుతున్న విజయ్

మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. పార్టీ అధినేత విజయ్ స్వయంగా రెండు స్థానాల నుంచి బరిలోకి దిగుతున్నారు. విజయ్ తన పూర్తి పేరు 'సి. జోసెఫ్ విజయ్'తో నామినేషన్ వేయనున్నారు. చెన్నైలోని పెరంబూర్, మధ్య తమిళనాడులో పట్టు కోసం తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్ నియోజకవర్గాల నుంచి ఆయన పోటీ చేయనున్నారు. తమ అభ్యర్థులను 'మక్కల్ కాప్పాలర్గల్' (ప్రజారక్షకులు)గా అభివర్ణించిన విజయ్, వారు రాజకీయ నాయకులు కాదని, ప్రజల్లో ఒకరని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తమ పార్టీకి, డీఎంకే కూటమికి మధ్యే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ చెన్నైలోని టీ నగర్ నుంచి, ప్రచార విభాగం నేత ఆదవ్ అర్జున విల్లివాక్కం నుంచి పోటీ చేయనున్నారు. మాజీ మంత్రి కె.ఎ. సెంగోట్టయన్ గోబిచెట్టిపాళయం నుంచి బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా విజయ్ పలు కీలక హామీలను ప్రకటించారు. తమిళనాడును డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం, 29 ఏళ్లలోపు నిరుద్యోగ యువతకు నెలవారీ ఆర్థిక సాయం, ప్రభుత్వ నియామకాల్లో పారదర్శకతకు ప్రత్యేక చట్టం, విద్యార్థులకు రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మార్చి 30 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండగా, విజయ్ నిర్ణయంతో డీఎంకే, ఏఐఏడీఎంకే కూటముల్లో రాజకీయ వేడి పెరిగింది.

తన కారు డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన విజయ్

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత తలపతి విజయ్ రాజకీయాల్లో తనదైన మార్క్ చూపిస్తున్నారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో తన వ్యక్తిగత కారు డ్రైవర్ కుమారుడిని నిలబెడుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 30 ఏళ్లుగా తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజేంద్రన్ పట్ల కృతజ్ఞత చాటుతూ, ఆయన కుమారుడు శబరినాథన్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. చెన్నైలోని విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శబరినాథన్‌ను తమ పార్టీ అభ్యర్థిగా విజయ్ ఖరారు చేశారు. వారసత్వ రాజకీయాలకు, ధనబలానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతికి భిన్నంగా, తనను నమ్ముకుని ఉన్న సాధారణ కార్యకర్తలకు, చదువుకున్న యువతకు అవకాశం కల్పిస్తాననే బలమైన సందేశాన్ని ఈ నిర్ణయం ద్వారా విజయ్ ఇచ్చారు. అభ్యర్థిగా శబరినాథన్ పేరును వేదికపై విజయ్ ప్రకటిస్తున్న సమయంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఈ అనూహ్య గౌరవంతో డ్రైవర్ రాజేంద్రన్, ఆయన కుమారుడు శబరినాథన్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నిర్ణయం పట్ల విజయ్ అభిమానులు, టీవీకే శ్రేణులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇదే నిజమైన నాయకుడి లక్షణమంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రష్యా కీలక ఓడరేవుపై ఉక్రెయిన్ పంజా.. నిలిచిన ఇంధన ఎగుమతులు

ఢిల్లీ: ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయలాంటి ఉస్ట్-లుగా ఓడరేవుపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడింది. బాల్టిక్ సముద్ర తీరంలో ఉన్న ఈ పోర్టులోని గ్యాస్ టెర్మినల్‌పై జరిగిన దాడితో భారీగా మంటలు చెలరేగాయి. ఫలితంగా, అక్కడి కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు సమీపంలో ఉన్న ఉస్ట్-లుగా పోర్టు రష్యా ఇంధన ఎగుమతులకు అత్యంత కీలకమైన కేంద్రం. ఐరోపా, ఆసియా దేశాలకు ఇక్కడి నుంచే అధిక మొత్తంలో చమురు, గ్యాస్ సరఫరా అవుతాయి. ఉక్రెయిన్ ప్రయోగించిన సుదూర శ్రేణి డ్రోన్లు రష్యా గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకుని, నేరుగా గ్యాస్ నిల్వ ట్యాంకర్లను ఢీకొట్టాయి. దీంతో అక్కడ పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం సంభవించి, కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఉక్రెయిన్ గత కొంతకాలంగా ఇలాంటి దాడులకు పాల్పడుతోంది. రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలు, ఇంధన నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటోంది. తాజా దాడిలో చమురు శుద్ధి యంత్రాలు (ఫ్రాక్షనేషన్ టవర్లు) దెబ్బతినడంతో రష్యా ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ దాడిని రష్యా రక్షణ శాఖ ధృవీకరించింది. కొన్ని డ్రోన్లను కూల్చివేశామని, అయితే మరికొన్ని లక్ష్యాన్ని ఛేదించాయని తెలిపింది. దీనిని ఒక 'ఉగ్రవాద చర్య'గా అభివర్ణించిన రష్యా, తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్‌ను హెచ్చరించింది.

# అమెరికాతో చర్చలకు సిద్ధం.. కానీ 5 షరతులు పెట్టిన ఇరాన్

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. అయితే, చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలంటే అమెరికా తమ ఐదు షరతులను తప్పనిసరిగా అంగీకరించాలని స్పష్టం చేసింది. ఇరాన్ విధించిన షరతుల్లో ప్రధానంగా.. తమ భూభాగంపై, ముఖ్యంగా ఇంధన వనరులపై అమెరికా, దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని విధించిన వాణిజ్య, చమురు ఆంక్షలన్నింటినీ పూర్తిగా ఎత్తివేయాలని కోరింది. అలాగే, పశ్చిమాసియా ప్రాంతం నుంచి, ముఖ్యంగా తమ సరిహద్దుల నుంచి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేసింది. వీటితో పాటు, యుద్ధం వల్ల దెబ్బతిన్న తమ చమురు బావులు, ఇతర మౌలిక సదుపాయాలకు అమెరికా నష్టపరిహారం చెల్లించాలని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకూడదని ఇరాన్ తేల్చిచెప్పింది. ఖతార్, ఒమన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇరాన్ విధించిన ఈ షరతులపై వైట్ హౌస్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. గతంలో 'షరతులు లేని చర్చల'కు మాత్రమే సిద్ధమని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తాజా పరిణామాలపై ఆసక్తి నెలకొంది. కాల్పుల విరమణ వంటి కొన్ని అంశాలపై సానుకూలంగా స్పందించినా, నష్టపరిహారం వంటి డిమాండ్‌కు అమెరికా అంగీకరించడం కష్టమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు..

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అంశంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మరోసారి కీలక చొరవ తీసుకున్నారు. ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు గట్టిగా కోరారు. రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వెంకయ్య నాయుడు నొక్కిచెప్పారు. అమరావతికి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రభుత్వాలు మారినా రాజధానిని మార్చే ప్రసక్తే ఉండదని, తద్వారా రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయి భరోసా లభిస్తుందని అమిత్ షాకు వివరించారు. వెంకయ్య నాయుడు ప్రతిపాదనలకు అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అమరావతి బిల్లుకు సంబంధించిన ముసాయిదాపై న్యాయశాఖ ఇప్పటికే తన కసరత్తు పూర్తి చేసిందని, త్వరలోనే దీనిని తుది నిర్ణయం కోసం కేంద్ర కేబినెట్ ముందుకు తీసుకువస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో పోలవరం నిధులు, విభజన హామీల అమలు వంటి ఇతర రాష్ట్ర ప్రయోజనాలపైనా చర్చ జరిగినట్లు సమాచారం.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

హైదరాబాద్: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

అమరావతి: దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అని, రికార్డులు సృష్టించాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలని, వారిని కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, అధినేత చంద్రబాబు దేశానికి చేసిన సేవలను లోకేశ్ గుర్తుచేశారు. "ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది. చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువకుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది" అని కొనియాడారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయడంలో, దళితుడిని లోక్‌సభ స్పీకర్‌గా నిలబెట్టడంలో చంద్రబాబు దార్శనికత గొప్పదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "క్లేమోర్ మైన్లకే భయపడని రక్తం మాది. అలాంటిది అక్రమ కేసులకు భయపడతామా? టీడీపీ అడ్రస్ లేకుండా చేస్తామన్న వాళ్లే ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గ్రామ స్థాయి నుంచి పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అహంకారం వీడి ప్రజలతో మమేకం కావాలని, లేదంటే గత పాలకుల గతే పడుతుందని హితవు పలికారు. మాజీ సీఎం జగన్‌పై లోకేశ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్' అనే వింత వ్యాధి వచ్చింది. అందుకే ఇతరుల కష్టాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఆయన ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలి" అని ఎద్దేవా చేశారు. 2024లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని లోకేశ్ తెలిపారు.

పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించిన చంద్రబాబు

మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

హైదరాబాద్: అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడిన పడిందని, ప్రజలు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 29,( నేటి శుభోదయ ),నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలం లో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మండల అధ్యక్ష పదవులకి దరఖాస్తులు స్వీకరించిన

**డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్**



వరంగల్ ప్రతినిధి : మార్చి 29 నేటి శుభోదయ :గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ పటిష్టం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కష్ట పడ్డ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు గుర్తింపు ఇస్తుందని వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గంలో మండల మరియు డివిజన్ అధ్యక్ష పదవుల కోసం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. తొలుత వర్ధన్నపేట మండలంలోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించగా, అనంతరం పర్వతగిరి మండలంలోని జేఆర్ఆర్ గార్డెన్స్‌లో కూడా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని ఎంపిక చేయడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి అర్హత, అనుభవం, ప్రజలతో అనుబంధం కలిగిన నాయకులు



ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదని, ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో తగిన అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పట్ల విశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం కలిగినవారే భవిష్యత్తులో నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కొత్త ఉత్సాహం వచ్చినట్లు నాయకులు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో మరింత సమన్వయం, క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మరియు పర్వతగిరి మండలాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల మరియు డివిజన్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పదవులకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకం

**: ఇన్స్పెక్టర్ శ్రీహరి**




సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం ద్వారా"సురక్షితంగా గమ్యం చేరడం" "ప్రాణాలతో ఉండటం" అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై సత్తుపల్లి లోని జెవిర్ కాలేజ్ లో వాకార్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు.

## ఎస్సై నరేష్ చేతుల మీదుగా మత్తు వ్యతిరేక పోస్టర్ల ఆవిష్కరణ




నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి:జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై నరేష్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, జిల్లా ఆర్టీఐ అధ్యక్షుడు పడకంటి శ్రీశైలం, న్యాల్‌కల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సై నరేష్ చేతుల మీదుగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోస్టర్లను ఆవిష్కరించారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజం మొత్తం కలిసి ఈ సమస్యను ఎదుర్కోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురుజువాడ గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన :ఖేడ్ చైర్మన్ నాగేష్ షేట్కార్



నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి : నారాయణఖేడ్ మున్సిపల్ జంట గ్రామమేనా మంగల్ పేట్‌కు చెందిన రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ కూకట్‌పల్లి లోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్‌మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్ ఆసుపత్రికి స్వయంగా వెళ్లి బాధితుడు ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే వైద్యులతో మాట్లాడి, రమేష్ షెట్ గారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాల్సిందిగా తెలిపారు.

## కల్వకోల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 29) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 8 లో క్రీడాకారులు నిర్ణయించడం జరిగింది దానికి గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రియమైన గ్రామ ప్రజలారా, యువతా, క్రీడాభిమానులారా గ్రామంలో నిర్వహిస్తున్న కల్వకోల్ ప్రీమియర్ లీగ్ సీజన్లో 8 ఒక క్రీడా పోటీ మాత్రమే కాదు, ఇది మన గ్రామ ఐక్యతకు, యువతలో ఉన్న ప్రతిభకు ఒక గొప్ప వేదిక. క్రికెట్ అంటే కేవలం ఆట కాదుఽఇది క్రమశిక్షణ, పట్టుదల, టీమ్ వర్క్ నేర్పించే గురువు. మైదానంలో గెలవడం కంటే, మన మనసులను గెలవడం ముఖ్యమని ఈ ఆట మనకు నేర్పుతుంది. ఇప్పటి యువత మొబైల్ ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. కానీ ఇలాంటి టోర్నమెంట్లు వారిని మైదానానికి తీసుకువచ్చి, ఆరోగ్యవంతమైన జీవన విధానానికి దారి చూపుతున్నాయి. ఆరోగ్యం గురించి ఒక మాట చెబుతాను

**"ఆరోగ్యం ఉంటేనే మన కలలు**




**నెరవేరుతాయి."**

క్రీడలు ఆడటం వల్ల శరీరం దృఢంగా మారుతుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఈ టోర్నమెంట్ ద్వారా మన గ్రామ యువత ఫిట్‌గా ఉండాలి, క్రమశిక్షణ పాటించాలి ఒకరికొకరు సహకరించాలి అనే మంచి విలువలను నేర్చుకోవాలి. గెలుపు-ఓటములు సహజండకానీ క్రీడాస్ఫూర్తి ఎప్పుడూ గెలవాలి. చివరిగాఽఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేస్తున్న నిర్వాహకులకు, ఆటగాళ్లకు, ప్రేక్షకులకు నా హృదయపూర్వక అభినందనలు.

**క్రీడే ఆరోగ్యంఽ ఆరోగ్యమే మహాభాగ్యం.**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ పులిమామిడి జనార్ధన్ గౌడ్. మరియు వాడు సభ్యులు మల్లేష్ యాదవ్ , శిరీష మహేందర్, మంగా శ్రీనివాస్, స్వాతి శేఖర్, రాధా కుమార్, శివకుమార్, వీరితోపాటు గ్రామ పెద్దలు అరటి వెంకటేష్, పులిమామిడి వెంకటేష్. మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, గోవర్ధన్, తిరుమల రాజశేఖర్, రాజ్ కుమార్, బక్కని నాగరాజ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## ఏకగ్రీవమైన టీఎన్జీవో రాష్ట్ర సంఘం ఎన్నికలు

**అధ్యక్షునిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఏం.హుస్సేనీ ముజీబ్ లు ఏకగ్రీవం -**

**ఉద్యోగులకు అండగా ఉంటాం**

**- సమస్యల పరిష్కారమే ఎజెండా పని చేస్తాం**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే ఏకైక లక్ష్యమని టిఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం అయన యావత్ రాష్ట్ర సంఘం భాద్యులు, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన నిలబడి పోరాడేందుకు వెనక్కు వచ్చే ప్రసక్తి లేదన్నారు. వారి సమస్యలే ఏకైక ఎజెండా అని అయన పేర్కొన్నారు. టీఎన్జీవో రాష్ట్ర సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలీ లోని బి టి ఎన్ జి ఓస్ హౌసింగ్ సొసైటీ కార్యాలయ ఆవరణలో జరిగాయి. వీటిలో ఎన్నికల అధికారిగా సుగుణాకర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి సురేష్ వ్యవహరించారు. సింగిల్ సెట్ నామినేషన్ దాఖలు కావడంతో రాష్ట్ర కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనది. దీన్ని ఎన్నికల అధికారులు




ధ్రువీకరించారు.

**- రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీశ్వర్, ముజీబ్**

టిఎన్జీ ఓస్ రాష్ట్ర సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్ లో జరిగాయి. వీటిలో నూతన అధ్యక్షునిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గచ్చిబౌలీ లోని భాగ్యనగర్ హౌస్ బిల్డింగ్ సోసైటీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ సెట్ నామినేషన్ వచ్చినందున వారిరువురితో పాటు మొత్తం 17 మందితో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి కొణిదెల శ్రీనివాస్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, మరో కార్యదర్శి గంగవరపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**- ఖమ్మం జిల్లాకు దక్కిన పదవి**

నూతనంగా జరిగిన ఎన్నికల్లో ఖమ్మం జిల్లాకు పదవి దక్కింది. ఆదివారం గచ్చిబౌలీ లో భాగ్యనగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో కార్యాలయంలో జరిగిన టిఎన్జీ ఓస్ కేంద్ర సంఘం ఎన్నికల్లో జిల్లాకు చెందిన జడ్ ఎస్ జయపాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో కేంద్ర సంఘంలో జిల్లాకు స్థానం దక్కినట్టయింది.

## ఏదులాపురం మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించి ఉద్యోగుల రుణం తీర్చు కుంటాం

**చైర్ పర్సన్ అనిత**

**- అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడండి పిలుపునిచ్చిన రవి మారుత్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగ ఉపాధ్యాయ కమిషనర్ వెల్ఫేర్ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగులు ఇక్కడ తమ సమస్యల కోసం ఐక్యతగా ఏర్పడటం ఆనందంగా ఉందని వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం పై రవిమారుత్ మాట్లాడుతూ అమెరికా ప్రపంచంలో పెత్తందారీ విధానాన్ని కొనసాగిస్తుందని అనేక దేశాలను కబళించి సామ్రాజ్యాన్ని విస్తరించుకోవటానికి ప్రయత్నిస్తుందని, అమెరికా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక యుద్ధాలు చేస్తుందని, వేల మంది అమాయక ప్రజలు బలి అవుతున్నారని లక్షల కోట్ల రూపాయల ధనం వృధా అవుతుందనీ , అందరికీ ఆమోదయోగ్యమైన ఐక్యరాజ్యసమితి ఉండగా పెట్రోలియం ఉత్పత్తి చేస్తున్న దేశాలలో జోక్యం చేసుకుని తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే భారతదేశం తటస్థ విధానాన్ని అవలంబించడం సరైనది కాదని ఇలాంటి విధానం రేపు మనకు కూడా నష్టదాయకంగా ఉంటుందని మనలను రక్షించడానికి కూడా మరెవరు రారని, స్పష్టమైన వైఖరిని కలిగి ఉండి అమెరికన్ సామ్రాజ్యవాదంను ఖండించాలని అన్నారు .ఉద్యోగుల సంక్షేమమే కాకుండా సామాజిక స్పృహ కలిగి ఇలాంటి సెమినార్లు ఏర్పాటు చేసిన ఉద్యోగుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బుర్ర మహేష్, కడువ నవీన్, వెంపటి ఉమారాణి, దండి, రంగారావు, దండి శ్రీజ , దివ్య, వెంకటరెడ్డి, బి భాస్కర్, బి ప్రసాద్, పూల్ చంద్, అసోసియేషన్ నాయకులు విజయ్, ఎర్ర మల్ల శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, శోభన్, శంకర్, కిషన్ నాయక్ , రాములు నాయక్, మల్లయ్య, సాయిబాబా , దేవయ్య,పెరుమాళ్ళ పల్లి శ్రీనివాస్, వెంకటరమణ, వీరన్న , మల్లికార్జున్, రాణి,ఎస్ వెంకటేశ్వరరావు,టి. శ్రీనివాసరావు, పుల్లయ్య, మధుకర్ రెడ్డి, పి.వెంకటేశ్వరరావు, హరికిషన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## హోసన్నా జయధ్వానాల తో మారు మ్రోగిన చర్చి



నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణం లోని ఇందిరానగర్ లో మెతోడిస్ట్ చర్చిలో ఆదివారం మట్టల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. యేసుక్రీస్తు యెరూషలేములోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. భక్తులందరూ చేతుల్లో ఖర్జూర మట్టలు పట్టుకుని పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. 'హోసన్నా' జయధ్వానాలతో పట్టణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, పాస్టర్లు ప్రత్యేక సందేశం అందించారు.

## రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**సి ఐ రఘుకుమార్**



నేటి శుభోదయ వికారాబాద్ 29 మార్చి:వికారాబాద్ (రామయ్యగూడ రోడ్ )పీఎస్‌కు వచ్చే ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే గేట్ వద్ద తరచూ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. రైలు వచ్చే సమయంలో గేట్ వేయగానే వాహనదారులు గేట్ దాటేందుకు తొందరపడటం వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి, రైలు వెళ్లిపోయిన తర్వాత కూడా ట్రాఫిక్ పూర్తిగా క్లియర్ కావడానికి చాలా సమయం పడుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను గుర్తించిన సి ఐ రఘు కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుని కొత్త ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సమస్యకు పరిష్కారంగా రైల్వే గేట్ వద్ద బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు మరియు మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది. ఈ సిస్టమ్‌ను నేరుగా పోలీస్ స్టేషన్‌కు కనెక్ట్ చేసి, అక్కడి నుంచే అవసరమైనప్పుడు ప్రజలకు అనౌన్స్‌మెంట్ చేసే విధంగా ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించి వాహనాలు సులభంగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. పోలీసులు ప్రజలకు ముఖ్యంగా ఒక సూచన చేశారు. రైలు వచ్చే సమయంలో ఎవరూ కూడా బొల్లార్డ్స్‌ను దాటి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించకూడదు. అలాంటి చర్యలు ట్రాఫిక్ జామ్‌ను మరింత పెంచుతాయి. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై పోలీస్ స్టేషన్ నుంచే సీసీ కెమెరాల ఆధారంగా నేరుగా చలాన్లు జారీ చేయబడతాయి. ఈ కొత్త వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సురక్షితంగా, వేగంగా ప్రయాణం చేయడానికి సహాయపడుతుందని పోలీసులు ఆశిస్తున్నారు.

## ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వై. నరేందర్ రెడ్డి ఎన్నిక

**ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జర్నలిస్టులు.**




రాజేంద్రనగర్, మార్చి 29 (నేటి శుభోదయ):ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వై.నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ)11వ ప్లీనరీ సమావేశాలు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రియ కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం నూతన జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు,కేంద్ర మంత్రి పేమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రులు పార్థ సారథి,నిమ్మల రామకృష్ణ,టీడీపీ పార్లమెంటరీ నేత శ్రీకృష్ణ దేవరాయులు,ఎంపీ అప్పల నాయుడు,మాజీ కేంద్ర మంత్రి ఎమ్మెల్యే సుజనా చౌదరి,ఎమ్మెల్యేలు,రెండు తెలుగు రాష్ట్రాల మీడియా అకాడమీ చైర్మన్లు కే శ్రీనివాస్ రెడ్డి,ఆలపాటి సురేష్,మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,25 రాష్ట్రాల నుండి ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ నేత వై.నరేందర్ రెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ పదవి లభించడంతో తెలంగాణ ముఖ్యంగా రంగారెడ్డి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి గత అనేక దశబ్దాలుగా వివిధ ప్రముఖ దినపత్రికలలో పనిచేసి ప్రస్తుతం ముద్ర పత్రిక ఎడిటర్ గా పనిచేస్తున్నారు. అదేవిదంగా యూనియన్ లో అనేక సంవత్సరాలనుండి వివిధ పదవులు నిర్వహించి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడ పనిచేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా,జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్ కుమార్,శివ కుమార్,నాగేంద్ర చారి తదితరులు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. నరేందర్ రెడ్డి ఎన్నికతో తెలంగాణ జర్నలిస్టుల ప్రతిష్ట మరింత పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి చరిత్రలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ లో కీలక బాధ్యత చేపట్టబోతున్న నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు బల్విందర్ సింగ్ జమ్మూ, సోమ సుందర్ లకు,ఈసి సభ్యులగా ఎన్నికైన సత్యనారాయణ,శేఖర్,అజిత,శ్రీనివాస్ లకు కూ

## శామీర్‌పేట మండల బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా

**ధీరావత్ భీమా నాయక్ నియామకం**




శామీర్‌పేట, మార్చి 29 : శామీర్‌పేట మండల ( అలియాబాద్ మున్సిపాలిటీ) బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా తుర్కపల్లి గ్రామానికి చెందిన ధీరావత్ భీమా నాయక్ నియామక పత్రం అందుకున్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ శామీర్‌పేట మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ భీమా నాయక్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన భీమా నాయక్ మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, జిల్లా, రాష్ట్ర నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా అప్పగించిన బాధ్యతలను పార్టీ అధిష్టానం సూచనల మేరకు సక్రమంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నీరుడి అశోక్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్ రావు, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు జివికె.యాదవ్, కీసరి సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడిగా(గట్టు)

**-గౌడ్ సంగం అభివృద్ధి దిశగా కార్యక్రమలను నిర్వహిస్తా!**

**వెల్జాల్ గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షుడు గా తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు)**



నేటిశుభోదయ:తలకొండపల్లి (మార్చ్:29)తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో తిరుమలి రాఘవేందర్ గౌడ్ (గట్టు) నూతన అధ్యక్షులుగా,ఎన్నికయ్యారు.అనంతరం తిరుమణి రాఘవేంద్ర గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన గౌడ సంఘం నాయకులు,తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై పూర్తి విశ్వాసంతో వెల్జాల్ గ్రామ గౌడ కులస్తులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు,గౌడ్ సంగం అభివృద్ధి దిశగా కార్యక్రమలను నిర్వహించి,ఐక్యతకు కృషి చేస్తామని తెలిపారు.

# వరంగల్-2 డిపోలో అగ్నిప్రమాదం
# : మంటల్లో విద్యుత్ బస్సు దగ్ధం



వరంగల్ ప్రతినిధి : మార్చి 29 నేటి శుభోదయ:వరంగల్ బస్సు డీపోలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డిపోలు ఉన్న ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి.వరంగల్ జిల్లాలోని వరంగల్-2 డిపోలో ఆదివారం తెల్లవారుజామున పెను ప్రమాదం తప్పింది. డిపోలో నిలిపి ఉంచిన ఒక ఎలక్ట్రిక్ బస్సులో హఠాత్తుగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.ఆదివారం తెల్లవారుజామున అందరూ గాఢనిద్రలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. పార్కింగ్ చేసి ఉన్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించడంతో వాహనం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, అసలు కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. వాహనం పూర్తిగా కాలిపోయినప్పటికి ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం

**శరవేగంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం పనులు**

**వాసవి మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి**

**- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి**

**దాదాపు 10 కోట్ల రూపాయల తో ఆలయ నిర్మాణం**



గజ్వేల్, 29 ఆదివారం మార్చ్ 2026 : నేటి శుభోదయ సిద్దిపేట : జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య భవన్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పనులను పరిశీలించిన అనంతరం వైశ్య భవనంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య కుల దైవం జగన్మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, గత ప్రభుత్వం కేటాయించిన వైశ్య భవన్ స్థలంలో ఆర్యవైశ్యుల దాతల సహకారంతో, దాదాపు పది కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని త్వరలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, 2వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్, ఏ ఎం సి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ఎర్రం శ్రీనివాస్, తోట బిక్షపతి, ములుగు రంగయ్య, గుడాల రాధాకృష్ణ, ఉప్పల కృష్ణమూర్తి, అత్తెల్లి నాగేంద్రం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళా మణులు, చిన్నారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజక వర్గంలో అంతా కక్కుర్తే

**- మల్లెమడుగు సైన్స్ ల్యాబ్ లో రాజకీయ జోక్యం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీకి చెందిన నేతలు ప్రతి దానిలో అంతా ఇంతా కాదు మరి అంతా కక్కుర్తే అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... మల్లెమడుగు హైస్కూల్ లో విద్యార్థుల కోసం సైన్స్ ల్యాబ్ ను కేంద్ర ప్రభుత్వం పిఎం పథకం ద్వారా రూ 21 లక్షల నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో ల్యాబ్ నిర్మాణానికి సంబంధించి అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులకు అప్పగించారు. అయితే ఇక్కడే మరి అధికార పార్టీ అయైన కాంగ్రెస్ నేతలు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఒత్తిడి పెంచి ఆ పనులను అక్కడ ఉండే అధికార పార్టీ కి చెందిన నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు, జి సుధాకర్ లతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని కాదని అధికార పార్టీ నేతలే పనులు చేసేందుకు ముందుకు రావడం పట్ల తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. కేవలం రూ 21 లక్షల రూపాయల నిధుల విషయంలో ఇలా వ్యవహరించడం వల్ల ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న మంచి పేరు పోతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ప్రతి చిన్న విషయంలోనూ అధికార పార్టీ నేతలే కాకుండా మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ కూడా జోక్యం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు పునరాలోచన చేసి అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తారని ఆశిద్దాం.

# గజ్వేల్‌లో 'ఎస్వీ జ్యూవెల్లరీ' వన్ గ్రామ్ గోల్డ్ షాపు ప్రారంభం



గజ్వేల్, 29 ఆదివారం మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణంలోని నూతన మోడల్ బస్ స్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎస్వీ జ్యూవెల్లరీ' వన్ గ్రామ్ గోల్డ్ షోరూమ్‌ను ఖమ్మంపల్లి సర్పంచ్ కరుణాకరన్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన తొలి విక్రయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత కరుణాకరన్ రెడ్డి, మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, సామాన్య ప్రజలు అసలు బంగారాన్ని కొనలేని పరిస్థితి నెలకొందని, ఇలాంటి తరుణంలో గజ్వేల్ ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వన్ గ్రామ్ గోల్డ్ నగలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. మహిళలకు నచ్చే విధంగా, లేటెస్ట్ ట్రెండ్‌కు అనుగుణంగా అనేక రకాల డిజైన్లు ఈ షాపులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లికూతురు అలంకరణకు అవసరమైన నగలు, మహిళలు, యువతీ యువకులు వివిధ శుభకార్యాలకు ధరించే ప్రత్యేక ఆభరణాలు ఇక్కడ లభిస్తాయన్నారు. గజ్వేల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాణ్యతతో కూడిన వన్ గ్రామ్ గోల్డ్ నగలు ఇక్కడ సరసమైన ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యాజమాన్యం , నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైలు ఢీకొని వ్యక్తి గాయాలు ఆసుపత్రికి తరలింపు



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మార్చి 29:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కొత్తూరు మున్సిపాలి పరిధిలో రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని రైలు ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డ ఘటన స్థానికంగా కలకలం రేపింది వివరాల్లోకి వెళ్తే ఒడిశా రాష్ట్రానికి చెందిన బినోద్ జేనా (55), తండ్రి కానహేయ్ జేనా,ప్రస్తుతం కొత్తూరు ప్రాంతంలోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం ఆదివారం ఆయన రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా అకస్మాత్తుగా వచ్చిన రైలు ఢీకొనడంతో కిందపడిపోయి గాయాలపాలయ్యాడు.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు సంఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి రామచంద్రయ్య,పైలెట్ రమేష్ యాదవ్, తక్షణమే స్పందించి గాయపడిన వ్యక్తిని షాద్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# కొండ్రు యాదగిరి మాదిగ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 29) ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండ్రు యాదగిరి మాదిగ అకాల అకాల మరణం గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి స్వర్గస్తులయ్యారు ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమ నాయకుడు కొండ్రు యాదగిరి మాదిగ కుటుంబాని పరామర్శించిన పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. కొండూరు యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. మనోధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు యొక్క కార్యక్రమంలో ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ తోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్




కుకునూర్ పల్లి, మార్చి 29 ఆదివారం 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : కుకునూరు పల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య కారణాలతో చికిత్స పొంది, ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. అనబోయిన వరలక్ష్మి: రూ. 57,500 కొండ బాల్నగర్: రూ. 55,000 మల్లం రజిత: రూ. 24,000 అనబోయిన విగ్నేష్: రూ. 22,500 బండారి రాజు: రూ. 15,000 ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపద కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని వారికి ఈ నిధులు ఎంతో భరోసానిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, రెడ్డిమైన రవీందర్, ప్రవీణ్ లక్ష్మణ్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ యువకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిఆర్టియు ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వైరా ఎంఈఓ వైఖరి మార్చుకోవాలి



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు పిఆర్టియు మహిళా ప్రధానో పాధ్యాయులను, పిఆర్టియు సంఘ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం అని ఆ సంఘం నేతలు హెచ్చరించారు. పిఆర్టియు సంఘ సభ్యుల పట్ల తన ప్రవర్తన మార్చుకోలేని పక్షంలో సంఘం తరఫున కార్యాచరణ ప్రకటిస్తామని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు హెచ్చరించారు. ఆదివారం వైరాలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గన్నవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లత పట్ల పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి అడుగడుగున ప్రతి విషయంలో కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. లత ఈ సంవత్సరం 40 మంది కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం ఒక చరిత్ర అని కనీసం ఆ సమయంలో వారిని ప్రశంసించలేదు అని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ చేత నిర్వహించబడిన ఉల్లాస్ ట్రైనింగ్ కు ప్రధానోపాధ్యాయురాలిగా పి.లత హాజరు కావలసి ఉంటుంది. ప్రధానోపాధ్యాయురాలుగలత ను పిలవకుండా అవమానానికి గురి చేశారని తెలిపారు. ఇట్టి విషయమై ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈఓ పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు గట్టిగా నిలదీయగా ఆమె చేతగాదు అని పిలవలేదని సమావేశంలో ఎంఈఓ వివరణ ఇచ్చారు. ఏ విషయంలో మేడం చేతకాదు అని గట్టిగా అడగగా ఈసారి నుండి ఈ రకంగా జరగదు అని హామీ ఇచ్చి కూడా కక్షపూరిత ధోరణిని కొనసాగించారని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవం జరిగితే కనీసం మండల విద్యాశాఖ అధికారిగా ఉండి ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోవడానికి తీవ్రంగా ఖండించారు. అధికారులు పాఠశాల సందర్శన సమయంలో ఉపాధ్యాయులను మంచి పనులు ఉంటే ప్రశంసిస్తారు, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని సరిదిద్దుకోమని తెలుపుతారు. అధికారులు వెళ్లిన తర్వాత మీడియాకు సమాచారం ఇచ్చే సమయంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులను వారు చేసిన పనులను మంచిగా ప్రశంసించిన విషయాలను మీడియాకు తెలపకుండా, ఏమైనా సరిదిద్దుకోమని చెప్పిన విషయాలు మాత్రమే బయటకు తెలియజేసి ఉపాధ్యాయుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి ఆనందం పొందుతున్నారని తెలిపారు. నాగబత్తిని స్వప్న ప్రధానోపాధ్యాయురాలుగా ఉన్న పాఠశాలలో అధికారుల సందర్శన సమయంలో ప్రశంసించిన మంచి విషయాలను తెలపలేదని కేవలం సరి చేసుకోమని చెప్పిన చిన్న చిన్న విషయాలను మాత్రమే మీడియాకు తెలిపారని తెలియ జేశారు. ఇట్టి విషయాలను మా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ద్వారా జిల్లా కలెక్టర్,రాష్ట్రవిద్యాశాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన టీవీకే చీఫ్ విజయ్



తమిళనాడు, నేటి శుభోదయ :::తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్నాయి. దీంతో తమిళ సూపర్ స్టార్, తమిళగ వెట్రి కళగం (టివికె) అధినేత విజయ్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అయితే అభ్యర్థుల్లో తన వ్యక్తిగత డ్రైవర్ అయిన రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌కు విరుగంబాక్కం నియోజకవర్గం టికెట్ కేటాయించారు. ఈ క్రమంలో శబరినాథన్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. కాగా ఈ అంశం ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. విజయ్ నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి టి. ఆచారి గారు పాదాభి వందనం

**కల్వకుర్తి నియోజకవర్గం చిరకాల వాంఛ "కల్వకుర్తి కి రైల్వే లైన్"రాక**

**జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**



కల్వకుర్తి నియోజకవర్గం చిరకాల వాంఛ "కల్వకుర్తి కి రైల్వే లైన్" నిర్మాణంలో భాగంగా డోర్నకల్ (వయా) గద్వాల్ - లైన్, సూర్య పేట, నల్లగొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్,వనపర్తి, రైల్వే 296 కిలోమీటర్ల రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్స్ సర్వే (ఎఫ్ ఎస్ ఎల్ ) పూర్తయిందని, త్వరలో నిర్మాణం కాబోతుందని రైల్వే శాఖ మాత్యులు అశ్విని వైష్ణవి పార్లమెంటులో ప్రకటించిన సందర్భంగా.కల్వకుర్తి పట్టణంలో బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభివందనం చేశారు.కల్వకుర్తి మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు కు నిధులు మంజూరు చేయడంపై ఆచారి హర్ష వ్యక్తం చేశారు.ఈ నిధుల కేటాయింపుతో ప్రాంతీయ అభివృద్ధి వేగవతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# 3కోట్ల 5 లక్షలతో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించిన క్రీడా ప్రాంగణానికి నాసిరకం పనులు పూర్తి చేసిన

**నేడు ఎవరు ఆడుకొని స్థితిలో ఉండడం చాలా దౌర్భాగ్యం**

**మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ**

రాజేంద్ర నగర్,మార్చి29(నేటి శుభోదయ):3కోట్ల 5 లక్షలతో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించిన క్రీడా ప్రాంగణానికి నాసిరకం పనులు పూర్తి చేసిన నేడు ఎవరు ఆడుకొని స్థితిలో ఉండడం చాలా దౌర్భాగ్యం అని మణికొండ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ హెచ్చరించారు.ఆదివారం క్రీడలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం క్రీడా విధానం పై తేట తెల్లగా ప్రాణఃలికలను ప్రకటించినను,రాష్ట్ర ముఖ్య మంత్రంమో క్రీడలు నాయకులకు వత్తాసుగా కాకుండా ప్రజలకు చేరువగా ఉండాలని బహిరంగ సభలలో చెప్పడం పరిపాటి కాగా అందుకు బిన్నంగా పూర్వ మణికొండ మునిసిపాలిటీ అధికారులు,అప్పటి ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యములో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించిన క్రికెట్ మైదానం టెండర్ ఉల్లంఘనలతో పూర్తి అవినీతి మయముగా చేయడం జరిగిన దరిమిలా అందుకు విచారణ చేస్తూ,పునరుద్ధరణ,నిర్వహణ బాధ్యతల అప్పగింతపై సమగ్ర విచారణ తలపెట్టాలని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గతములో పలుమార్లు కోరడం జరిగినది.వాస్తవానికి రూ.3.05 కోట్లు ప్రజల పన్ను డబ్బు ఖర్చు చేసి నిర్మించిన ఈ మైదానం,నాసి రకమైన పనితనం కారణంగా ప్రస్తుతం వినియోగానికి అనర్హముగా మారినది.ముఖ్యంగా క్రికెట్ పిచ్ ఆటకు అసలు పనికి రాని స్థితిలో ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.మరొక ఆందోళన కరమైన విషయం ఏమిటంటే క్రికెట్ మైదానాన్ని 19 నవంబర్ 2025న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించగా,పనులకు సంబంధించిన టెండర్లు మాత్రం 27 నవంబర్ 2025 న పిలవబడడం,టెండర్ ప్రక్రియకు ముందే ప్రారంభోత్సవం నిర్వహించడం మంత్రి వర్యుల,అధికారుల,మాజీ కౌన్సిల్ సభ్యుల ప్రత్యేకత. ఇట్టి విషయమై సాధారణ పరిపాలనా లోపం కానే కాదనీ,వ్యవస్థ పరమైన అవక తవకల పరాకాష్టగా భావించాల్సిన దుస్తితిగా వ్యవహరించ వలసి వస్తున్నది,టెండర్ విధానాల ఉల్లంఘన,పారదర్శకత లోపం తెలంగాణ మునిసిపల్ చట్టం 2019కి పూర్తి విరుద్ధం.ఇకపోతే,గత అనేక సంవత్సరములుగా స్థానిక నవజ్యోతి యువజన సంఘం వారు మైదానాన్ని ఆక్రమణల నుండి కాపాడుతూ,స్వంత నిధులతో టోర్నమెంట్లు నిర్వహిస్తూ యువతకు సేవలందిస్తోంది.ప్రభుత్వం విఫలమైన చోట,ఈ సంఘం కృషి ప్రశంసనీయం.అందు వల్లన మైదానం నిర్వహణను నవ జ్యోతి యువజన సంఘానితో రెవెన్యూ షేరింగ్ పద్ధతిలో పరస్పర అంగీకార ఒప్పందముతో కొనసాగించాలి.మైదానం,ముఖ్యంగా పిచ్‌ను తక్షణం పునరుద్ధరించి ఆటకు అనుకూలంగా మార్చాలి.టెండర్ ప్రక్రియలో జరిగిన లోపాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాలి,బాధ్యులపై చర్యలు తీసుకుని,కాంట్రాక్టర్‌ను అవసరమైతే బ్లాక్ లిస్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు.మొత్తం పనులపై స్వతంత్ర సాంకేతిక ఆడిట్ నిర్వహించాలనీ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాద్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలల కిరణ్,విజయలక్ష్మి,మొహమ్మద్ ఆరిఫ్,రాజేంద్ర ప్రసాద్,సుమ నళిని,చెరుకూరి బాలాజీ తది తరులు డిమాండ్ చేశారు.

# శ్యామ్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్

**ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 29:ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల సర్కిల్‌లోని ఆదిబట్ల డివిజన్‌లో మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో, శ్యామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ హెల్త్ క్యాంప్‌ను ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ క్యాంప్‌లో ప్రముఖ జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ తమ వైద్య బృందంతో పాల్గొన్నారు. అలాగే డాక్టర్ రంగరాజ్ ,డాక్టర్ శ్రీనివాస్ ,డాక్టర్ రాఘవేంద్ర వంటి ఆర్థోపెడిక్స్ కార్డియాలజీలో నిష్ణాతులైన వైద్యులు సేవలు అందించారు.అదేవిధంగా ఈ సి జి టు డి ఎకో టెక్నీషియన్లు మరియు వివిధ రకాల బ్లడ్ టెస్టులు నిర్వహించిన వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు.ఈరోజు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 240 మంది ఆదిబట్ల గ్రామస్తులు వివిధ వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సూచనల మేరకు వారికి శ్యామ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ముప్పై ఐదు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తమ బీపీ, షుగర్ తదితర పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నిత్యవ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే మర్రి నిరంజన్ రెడ్డి శ్యామ్ హాస్పిటల్ డాక్టర్ల బృందం, వైద్యులు, టెక్నీషియన్లు నర్సులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపతిగల్ల మహిపాల్ జడ్పిటిసి ,మాజీ కోరె కలమ్మ (మాజీ వైస్ చైర్మన్), లావణ్య పాండురంగారెడ్డి (కౌన్సిలర్), జమ్మ శ్రీశైలం పిఎసిఎస్ చైర్మన్ ,మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా దేవరయాంజాల్‌లో గరుడ సేవ



శామీర్ పేట, మార్చి 29:శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో గరుడ సేవ వైభవంగా నిర్వహించారు. అర్చకుడు కందాళ సీతారామాచార్యుల పర్యవేక్షణలో భక్తుల సహకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత, డీఈ సంతోష్, అసిస్టెంట్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమంలో భాగమయ్యారు. అనంతరం గరుడ సేవలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.29ఎస్ ఎమ్ పి టి 4 గరుడ సేవా కార్యక్రమంలో పాల్గొన్న కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత,జిల్లా ఆర్టిఏ సభ్యులు జైపాల్ రెడ్డి తదితరులు

## శామీర్‌పేటలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నూతన మండల కమిటీ ఎన్నిక



శామీర్ పేట, మార్చి 29:శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తాలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆదివారం మేడ్చల్ జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, ఉపాధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శామీర్‌పేట మండల మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్ (అలియాబాద్), ఉపాధ్యక్షుడిగా వాసాలమర్రి రమేష్ పటేల్ (శామీర్‌పేట), ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల నర్సింగ్ రావు పటేల్ (లల్గాడిమలకపేట), కోశాధికారిగా దేవరశెట్టి రాజు పటేల్ (పోతాయిపల్లి) ఎన్నికయ్యారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ఉపాధ్యక్షుడు సుంకరి వినోద్ పటేల్, సంయుక్త కార్యదర్శి వైల ఎల్లయ్య పటేల్, ఎంసీ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ పటేల్, కౌన్సిలర్ తూము శ్యామ్ పటేల్, జిల్లా కార్యదర్శి మామిండ్ల ప్రవీణ్ కుమార్ పటేల్, పెద్దలు మామిండ్ల అశోక్ పటేల్, బుద్ధి సత్తయ్య పటేల్, అలియాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు తోట లక్ష్మణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.29ఎస్ ఎమ్ పి టి 2 ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

## రెండోవ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో ఆదివారం రెండో వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వలికె శ్రీనివాసులు, ఆరే రాఘవేందర్, సీమల శ్రీనివాసులు, గంద్ర రమేష్ గౌడ్, సింగిడి రాజేందర్ రెడ్డి, ఢిల్లీ రమేష్, గౌరిగే వీరస్వామి, మూల మల్లేష్, తైద విజయ్ కుమార్, కుమ్మరి నరహరి, చాకలి శ్రీనివాస్, కొంగళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి పనులు ఎంతో అవసరమని, రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనిపై సంతోషం వ్యక్తం చేశారు.

## మహిళల అక్షరాస్యతకు పెద్ద అడుగు

**25 కేంద్రాల్లో పరీక్షల సందడి**

**1600 లక్ష్యంగా 1260 మంది హాజరు**



కేశంపేట, నేటి శుభోదయ:తెలంగాణ ప్రభుత్వ వాయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఉల్లాస్ నవ భారత్" కార్యక్రమం భాగంగా మండలంలో నిరక్షరాస్య మహిళలకు విద్యా వెలుగు నింపే ప్రయత్నాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండల పరిధిలోని 25 కేంద్రాల్లో అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1600 మంది మహిళలను పరీక్షలకు హాజరయ్యేలా లక్ష్యంగా నిర్ణయించగా, అందులో 1260 మంది మహిళలు పరీక్షలకు హాజరై మంచి స్పందన కనబరిచారు.పరీక్షల నిర్వహణను ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో సక్రమంగా చేపట్టారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు కేంద్రాలను సందర్శించి పరీక్షా ప్రక్రియను పరిశీలించారు. మండల విద్యా అధికారి చంద్రశేఖర్, ఎపిఎం, సీసీ లు కూడా కేంద్రాలను సందర్శించి పరీక్షలు ఎలా జరుగుతున్నాయో సమీక్షించారు.ఇక రంగారెడ్డి జిల్లా వాయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ అనిత మేడం ప్రత్యేకంగా కేంద్రాలను సందర్శించి పరీక్షా విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఈ



కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు చదువు పట్ల ఆసక్తి పెంచుకుని, స్వయం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.

## టీఎన్జీవో కేంద్ర సంఘం నూతన నాయకత్వానికి అభినందనలు



శామీర్ పేట, మార్చి 29:తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం అధ్యక్షుడిగా మరం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ముజీబ్ హుస్సైని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, టీఎన్జీవో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్, జిల్లా కార్యదర్శి బి. భరత్ కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా నిబద్ధత, పరిపాలనా మెరుగుదలకు జిల్లా తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా భద్రత, పదోన్నతులు, వేతనాలు తదితర అంశాల్లో నూతన నాయకత్వం సమర్థవంతంగా పని చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులకు సోయలేకపోవడం

**ఎయిర్‌పోర్ట్ బావర్చి హోటల్ పరిసరాల్లో దుర్వాసనకు అడ్డుకట్ట వేసే అధికారులే లేరా**

**బ్యాంకులు,వ్యాపారులకు ఇబ్బందులుమున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం**

**సిపిఐ నాయకుడు నర్రగిరి డిమాండ్**



రాజేంద్ర నగర్,మార్చి 29(నేటి శుభోదయ):ఏంది ఈ దౌర్భాగ్యం వ్యాపారం చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్న హోటల్ యజమాని మురుగునీరు మాత్రం రోడ్డుపై వదలడం చాలా నీచమైన చర్య అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మండల కార్యదర్శి నర్రగిరి కార్యదర్శి హెచ్చరించారు.ఆదివారం శంషాబాద్ ప్రాంతంలోని ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా మారి ప్రజలు,వ్యాపారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఇండియన్ బ్యాంక్,బజాజ్ ఫైనాన్స్ బ్యాంక్ పరిసరాలతో పాటు అక్కడి దుకాణ యజమానులు వ్యాపారం నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.డ్రైనేజ్ నీటిని రోడ్లపైకి వదిలేయడంతో దుర్వాసన



వ్యాపించి,ప్రాంత ప్రజలు,ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.అయినప్పటికీ స్థానిక మున్సిపల్ అధికారులు సమస్యపై పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ విషయంపై సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మండల కార్యదర్శి నర్రగిరి స్పందిస్తూ, పై అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని,దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని,ఎయిర్‌పోర్ట్ ప్రాంత ప్రతిష్టకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలలో భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు



రాజేంద్రనగర్,మార్చి 29(నేటి శుభోదయ):రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలలోని చర్చిలలో ఆదివారం మట్టల ఆదివారం(పాల్మ్ సండే) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రైస్తవులు అత్యంత పవిత్రమైన రోజుగా మట్టల ఆదివారంను బావిస్తారు.యేసుక్రీస్తు యెరుషలేము నగరంలోకి గాడిద మీద విజయవంతంగా ప్రవేశించిన సంఘటనకు జ్ఞాపకార్థంగా,ఈస్టర్ పండుగ కు ముందు వచ్చే ఆదివారం మట్టల ఆదివారం ను జరుపుకుంటారు.చర్చిలలో ఖర్జురపు,ఈత మట్టలను చేత బట్టుకుని హోసన్నా అంటు జయధ్యానాలు చేస్తు క్రీస్తును రాజుగా తమ హృదయాలలోకి ఆహ్వానిస్తారు.రాజేంద్రనగర్ మన్నా చర్చిలో..రాజేంద్రనగర్ మన్నా చర్చిలో పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్మోజెస్,సిస్టర్ సీహెచ్ ప్రభావతిల ఆధ్వర్యంలో జరిగిన మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలలో త్రైకాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు బుద్వేల్ కు చెందిన సిస్టర్ గోల్కొండ జెరుషా సునీతాజ్ బైబిల్ సందేశాలను వివరించారు.యేసు ప్రభువు తన శిశ్యులకు మీరు సమీపంలోని గ్రామానికి వెళ్లి కట్టబడిన గాడిదను గాడిద పిల్లను తోలుకొని రండి అని ఆజ్ఞాపించి దాని పైన కూర్చుని యెరుషలేము పురవీధులలో తిరుగుతుండగా ఆనాటి ప్రజలు ఆయనకు స్వాగతం పలికిన విషయాన్ని గుర్తు చేశారు.నేడు చర్చిలకు వెళ్తున్న విశ్వాసులు కూడా అనేక సం వత్సరాలుగా చర్చిలకు వస్తున్నా,ఇంకా పాపపు ఆలోచనలు,చెడు మార్గాలను అనుసరిస్తు జీవిస్తున్నట్లయితే వాటిని విడిచిపెట్టాలని సూచించారు.ఆయన రాకడ బహు సమీపంమైయున్నదని గ్రహించి మంచి అలవాట్లతో జీవించాలన్నారు.ఎన్ని సార్లు బైబిల్ వాక్యాలు విన్నప్పటికి పద్దతులు మార్చుకోకపోవడం మంచిది కాదన్నారు.యేసు క్రీస్తు చూపిన ప్రేమను ఇతరులకు చూపుతు,తగ్గింపు స్వభావం కలిగి జీవించాలన్నారు.వివిధ చర్చీలలో..బుద్వేల్ మెథడిస్ట్ చర్చి,బెథెస్ట్రా మిషన్ గాస్పెల్ చర్చి, కోనేటి ప్రార్థన మందిరంతో పాటు పలు చర్చిలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.హప్పీహోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ లో,అత్తాపూర్ రాక్ చర్చి,ఉప్పర్ పల్లి హోరేబు చిర్చి,హైదర్ గూడ అగాపే గాస్పెల్ చర్చి,అతాపూర్ చర్చిలతో పాటు దుర్గానగర్ ఎలోహిమ్ చర్చి,లక్ష్మీగూడ జీసస్ క్రైస్ట్ ప్రేయర్ ఫెలోషిప్,మధుబన్ కాలనీ బాప్టిస్ట్ చర్చి,కాటేదాన్ కల్వరి సన్నిధి,కర్మేల్ ప్రార్ధన మందిరాలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.పాస్టర్లు రెవరెండ్ కె నతానియేల్,సిస్టర్ ఎస్ యేసుమణి,పాస్టర్ జాన్ బైరోస్,పాస్టర్ ప్రణీత్ బాబు,రెవరెండ్ డాక్టర్ జి విజయభూషణం,రెవరెండ్ ప్యాట్రిక్,రెవరెండ్ కె సుందర్ పాల్,రెవరెండ్ పి స్వర్ణకుమార్,పాస్టర్ సోమారం రాజ్ కుమార్,పాస్టర్ జేపీ పాల్,రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్,పాస్టర్ జాన్ వెస్లీ,రెవరెండ్ ఎం విజయ్ కుమార్,పాస్టర్ యేసన్న,పాస్టర్ దినకర్,సిస్టర్ లీనాదేవదాస్,పాస్టర్ బట్టు శ్రీకాంత్,పాస్టర్ ప్రమోద్,పాస్టర్ పాల్ దేవరాజ్ ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ప్రార్థనలలో పాల్గొన్నారు.

## చిన్నచెల్మెడ ఆలయ నిర్మాణానికి విక్రమాదిత్య రూ.11 వేల విరాళం



నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం పరిధిలోని మునిపల్లి మండలం చిన్నచెల్మెడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ ఆలయ నిర్మాణానికి సంగారెడ్డి పట్టణానికి చెందిన కొలపాక విక్రమాదిత్య రూ.11 వేల నగదు విరాళం అందజేశారు. శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూత గిరి బర్దిపూర్ మహారాజ్ సమక్షంలో, గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య కూడా పాల్గొన్నారు.

## హోంగార్డుల బదిలీలపై ఇంత నిర్లక్ష్యమా

**- ఎంతకాలం విన్నవించాలి, ప్రభుత్వాలకు పట్టదా**

**- ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు స్పందించాలి**

**- స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను సత్వరమే బదిలీ చేయాలి**

**- సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

అమరావతి, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలు విన్నవించినప్పటికీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నుంచి హోంమంత్రి వంగలపూడి అనితకు, సీఎస్‌తోపాటు డీజీపీకి అనేక మార్లు లేఖలు రాసినప్పటికీ, స్వయంగా వినతులు ఇచ్చినప్పటికీ పట్టనట్టు ఉన్నారన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వంలోని ప్రజాప్లతినిధులకు ప్రాంతాల వారీగా మంత్రులుగా తగిన శాఖలు కేటాయించుకుని లబ్ధిపొందుతారని, వారికి కావాలిసిన సౌకర్యాల్ని, రాయితీలను మాత్రం పూర్తి స్థాయిలో పొందుతున్నారని పేర్కొన్నారు. అదే సామాన్య హోంగార్డులకు చిన్న బదిలీ సమస్యను మాత్రం ఉభయ రాష్ట్రాల్లో ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటిని పట్టించుకోవడంలేదన్నారు.ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం హోంగార్డుల సమస్యలపై ఆలకించడంలేదని, ఎన్ని వినతులు చేసినవా అవి బుట్టదాఖలవుతున్నాయని వివరించారు. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారని, ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగిందని, దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో వారికి రాష్ట్ర కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హోంగార్డులు నష్టపోతున్నారని తెలిపారు.

## కంది మండలంలో ఉల్లాస్ అమ్మకు అక్షరామల ఉల్లాస్ పరీక్షకు స్వయం సహాయక సంఘాల మహిళలు



కంది,మార్చి 29(నేటి శుభోదయ):కంది మండలంలో ఉల్లాస్ అమ్మకు అక్షరామల ఉల్లాస్ పరీక్షకు హాజరు అవుతున్న స్వయం సహాయక సంఘాల మహిళలు 25 సెంటర్స్ లో 600 మంది ఈ అవకాశం ఉపయోగించుకొని యుఎల్ ఎల్ ఏఎస్ పరీక్ష ఉత్తిర్ణులు అవుతున్నరు.ఈసందర్భంగా జిల్లా సి ఓ ఆర్డినేటర్ వెంకటస్వామి ఏపీఎం శివలక్ష్మి మాట్లాడుతూ..ఈ పరీక్ష ఇంతటితో అయిపోదు ఇంకా ౦౦ఎ ఎక్సమ్ రాయటానికి అర్హత కల్పిస్తారు,వీరికి సర్టిఫికెట్స్ కూడా ఇస్తారు,అందరు సభ్యులు చదువుకోవాలి అని చెప్పటం జరిగిందన్నారు.సిసి సంతోష,శశికళ,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనం పైన శ్రీకృష్ణ పరంధామునీ పల్లకి



నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని పురాతన శ్రీ రామాలయం బ్రహ్మోత్సవాల భాగంగా 7.వ రోజు ఆదివారం సాయంత్రం 05:30 నిమిషాల నుండి 7:00 గం"ల వరకు (పగటి సవారి) అశ్వ వాహనం పైన శ్రీకృష్ణుని పల్లకి సేవ శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా కొనసాగుతున్నాయి.ఆచార సాంప్రదాయ ప్రకారం, పల్లకి ఎదుట కాగడ వెలుతురుమధ్య నాలుగు మాడ వీధుల్లో ఎడమవైపునుండి ఈ ఊరేగింపు ప్రారంభమైంది.అశ్వ వాహనంపై కల్కి అవతారంలో శ్రీవారు దర్శనం ఇవ్వడం అనేది బ్రహ్మోత్సవాల్లో ఒక విశిష్టమైన భాగం. ఈ వాహనం దుష్ట శిక్షకునిగా, కల్కి అవతారంలో దర్శనమివ్వడం ద్వారా భక్తులకు ఆశీర్వాదాలు ప్రసాదిస్తాడు.బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజు రాత్రి, శ్రీవారు అశ్వవాహనంపై కల్కి అవతారంలో దర్శనమిస్తారు, ఇది దుష్ట శిక్షకునిగా, కల్కి అవతారంలో దర్శనమివ్వడం ద్వారా భక్తులకు ఆశీర్వాదాలు ప్రసాదిస్తాడు. కల్కి అవతారంలో శ్రీవారు దర్శనమివ్వడం అనేది బ్రహ్మోత్సవాల్లో ఒక విశిష్టమైన భాగం. పలు కాలనీవాసులు తెలికారు. శాస్త్రి నగర్, బ్రాహ్మణ గల్లి, మార్వాడి గల్లి, మహంకాళి నగర్, వడ్ల గల్లి మీదుగా వాగు గడ్డ వరకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. మహిళలు. శ్రీకృష్ణుడికి మంగళ హారతి నిరాజనం పడుతున్నారు. డప్పు చప్పుళ్ళ మధ్య కొనసాగుతున్న శోభయాత్ర లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మమే జీవన మార్గం..!

**మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి - ముగిసిన వసంత నవరాత్రులు**



నారాయణఖేడ్ మార్చి 29 నేటి శుభోదయ ప్రతినిధి:మన జీవితాన్ని సత్యం, న్యాయం, మంచి ప్రవర్తన, మానవత్వం, సేవాభావం, బాధ్యతతో నడిపించడమే నిజమైన జీవన విధానం అని, ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని మహామండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ సంస్థాన్ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం బెల్లాపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజు ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ఆనందగిరి మాత గత 9 రోజులుగా నిర్వహించిన వసంత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ముగిశాయి. ముగింపు రోజున గణపతి పూజ, కలశ స్థాపన, లలిత సహస్రనామ పారాయణం, చండీ పారాయణం, చండీ హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనామృతాన్ని అందించారు. దేవీ ఉపాసనతో మనస్సు శుద్ధి చెంది ధర్మ మార్గంలో నడిచే శక్తి కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ సేవాభావంతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ నందినిగిరి మాత,కాశీ దత్తు రెడ్డి, పట్లోళ్ల పండరినాథ్ పాటిల్, మేకల దత్తు రెడ్డి, శ్యామ్ న్న పాటు వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా నూతన అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చ్:29):తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గౌడ సంఘం పెద్దలు మరియు యువకులు సమావేశం ఏర్పాటు చేసి,నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ వివరాలు ఇలా గౌరవ అధ్యక్షులు గా తిరుమణి ప్రకాష్ గౌడ్, అధ్యక్షులు గా తిరుమణి రాఘవేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు అభిలాష్ గౌడ్ (పబ్బ) అయిల్ అజయ్ గౌడ్,కోశాధికారి తిరుమణి యుగందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు,అయిల్ మల్లేష్ గౌడ్,తిరుమణి లచ్చయ్య గౌడ్,కార్యనిర్వాహకులు అయిల్ అనిల్ గౌడ్,తిరుమణి రవి గౌడ్,అయిల్ ఆంజనేయులు గౌడ్,అయిల్ శశికిరణ్ గౌడ్,కార్యదర్శులు అయిల్ శ్రీనివాస్ గౌడ్,అయిల్ వెంకటేష్ గౌడ్,అయిల్ పెంటయ్య గౌడ్,అయిల్ కిరణ్ గౌడ్,అయిల్ కోటయ్య గౌడ్,అయిల్ అరుణ్ గౌడ్,సలహాదారులు,అయిల్ అంజయ్య గౌడ్,అయిల్ నరేందర్ గౌడ్,అయిల్ బాలయ్య గౌడ్,తిరుమణి పాండయ్య గౌడ్,తిరుమణి సత్యనారాయణ గౌడ్,అయిల్ సత్యనారాయణగౌడ్,తిరుమణి కృష్ణయ్య గౌడ్,మెక్తాల శ్రీనివాస్ గౌడ్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం కుల పెద్దలతో సలహాలు సూచనలు తీసుకొని గల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## 'మీ సమస్యమా పరిష్కారం' కార్యక్రమం నిర్వహణ





శామీర్ పేట, మార్చి, 29:శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని బాబాగూడ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో 'మీ సమస్యమా పరిష్కారం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించడంతో పాటు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకానికి దరఖాస్తులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. హైమా రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రమేష్ అంబటి, రాము ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, సురేందర్ రెడ్డి, ఇంద్రశేఖర్ రెడ్డి, బాలేష్, మురళి, కావ్య, లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు. 29ఎస్ ఎమ్ పి టి 5 మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వినతులను సమర్పిస్తున్న ప్రజలు

## బిసి రాజ్యాధికార సాధనకై నడుం బిగించిన పాదయాత్ర

**బ్లాక్ వార్డ్ క్యాస్ట్ రాజ్యాధికార సమితి మహిళా విభాగం యొక్క ఐక్యత**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 29:మహిళా విభాగం, సీఈవో, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పోషాల సరస్వతి ఆధ్వర్యంలో బీసీ రాజాధికార సమితి పాదయాత్రను ప్రారంభించింది.పాదయాత్రను రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల్ బొమ్మల గుడి వద్ద ఉన్న గుడిసెల నుంచి 29 మార్చ్ ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు,మిరియాల శ్రీలత, కొత్తూరి శారద యోగి లక్ష్మీ యాదవ్ సిద్దన సుమిత్ర కమిటీతో ఈ యొక్క పాదయాత్రను మహిళలు. బీసీ మహిళల రాజకీయ హక్కుల కోసం, మహిళలను చైతన్య పరచుట కోసం ప్రారంభించడం జరిగింది. మహిళలు రాజకీయంలోకి రావాలి.బీసీ మహిళలు నిరుద్యోగ, గృహిణులు, పేద మహిళలు అధికారంలోకి రావాలని లక్ష్యంతోటి బీసీ రాజాధికార సమితి మహిళా విభాగం పాదయాత్రను అట్టహాసంగా ప్రారంభించింది. పేద మహిళను రాజకీయం గా చైతన్యపరచడం పరుచుట లక్ష్యం. పేద మహిళలు రాజకీయాల్లోకి రావడం వలన పేదల సమస్యలు అసెంబ్లీ అసెంబ్లీలోకి వెళ్తాయి. బీసీలు ఎక్కువగా గ్రామాలలో ఉంటారు.బీసీలవోట్లు ఎక్కువగా గ్రామాలలో ఉంటాయి. గ్రామాలలో బీసీల మహిళలను చైతన్యం పరచడం వల్ల కొత్త శక్తివస్తుంది.ఒక మహిళకు అవకాశం ఇవ్వటం వలన ఒక వ్యక్తికి ఇచ్చినట్టు కాదు ఒక కుటుంబానికి, ఒక గ్రామానికి,ఒక బీసీ సమాజానికి అవకాశం ఇచ్చినట్టు అవుతుంది. సమాజ నిర్మాణం అనేది బీసీ మహిళల అధికారంతోటి సస్యశ్యామలంగా, సమానత్వం తోటి ఉండటానికి ఒక నాంది పలుకుతుంది.కాబట్టి బీసీ మహిళలు రాజకీయాల్లోకి రావాలని బి సి రాజ్యాధికార సమితి పాదయాత్రను మహిళా చైతన్య పదయాత్రను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ చాకలి ఐలమ్మ మిరియాల శ్రీలత మహిళా అధ్యక్షురాలు, గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ సిటిజన్ అధ్యక్షురాలు కొత్తూరి శారదా దేవి,పాల్గొన్నారు.

## రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ “ఎసిబి“ కి పట్టుబడ్డ పంచాయతీరాజ్ అధికారులు

విజయనగరం, నేటి శుభోదయ ::: రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పంచాయతీరాజ్ అధికారులు పట్టుబడ్డారు. ఈ ఘటన విజయనగరం జిల్లా కేంద్రం గజపతినగరం పంచాయతీరాజ్ కార్యాలయంలో చోటు చేసుకుంది. మెంటాడ గ్రామానికి చెందిన వివిధ పనులకు సంబంధించి సర్పంచ్ రాంబాబు నుంచి రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ పంచాయతీరాజ్ జేఈ గౌతమ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు.

## నిరక్షరాస్యత నిర్మూలన కోసం అమ్మకు అక్షరమాల కార్యక్రమం

### మున్సిపల్ కమిషనర్ ఎం. మనోహర్ రెడ్డి



మంథని, మార్చి-29 నేటి శుభోదయ:మెప్మా ఎండీ ఆదేశానుసారం, మంథని మునిసిపల్ కమిషనర్ ఆద్వర్యంలో ఆదివారం నిరాక్షరాస్యత నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన అమ్మకు అక్షరమాల కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మంథని పురపాలక సంఘం పరిధి లోని 13 వార్డులకు 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమములో 262 మంది పరీక్షకు హాజరు కావడం జరిగింది. అమ్మ కు అక్షరమాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము నిరక్షరాస్యతను నిర్మూలించుట అని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నియోజకవర్గం ప్రజలకు న్యాజ్ దావత్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,మార్చి29(నేటి శుభోదయ):జహంగీర్ పీర్ దర్గాలో న్యాజ్ మొక్కులు తీర్చుకోవడంలో ఎంతో ఆనందాన్నిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఆదివారం మైలార్దేవ్‌పల్లి అమ్మ గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ న్యాజ్ అనంతరం పలువురి నాయకులకు పిలిచి విందు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన సూచించారు.దీనికి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వేలాది మంది విచ్చేసిన ప్రజలకు అన్నదాన వితరణ చేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సామాజిక సేవలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు.ఈ సందర్భంగా అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొని సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమలో మనికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్,నార్సింగి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వేణు గౌడ్,నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్స్ ఏర్పుల కుమార్,లక్ష్మి శ్రీ, గండిపేట మండల మాజీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ బషీర్,శ్రావణ్ కుమార్,పుల్లారావు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఖమ్మం, వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతం




ఖమ్మం, నేటి శుభోదయ ::: గాంధీ చౌక్ చాంబర్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘం భవనం నందు ఆదివారం వాసవి క్లబ్ ఖమ్మం, వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇమ్మీడియేట్ పాస్ట్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ కొత్త వెంకటేశ్వర్ రావు ( ఇంటర్నేషనల్ డైరెక్టర్ ) , 36వ డివిజన్ కార్పొరేటర్ , జోన్ ఛైర్మెన్ వి ఎన్ పసుమర్తి రామ్మోహన్ రావు , గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి



శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ రోబోటిక్ మోకీలు మార్పిడి , ఆర్థోస్కోపీ, ట్రామా నిపుణులు డా. రాకేష్ కొమురవెల్లి , డా. భరత్ రెడ్డి కట్ట , డా. అన్వేష్ గౌడ్ సి హెచ్ పాల్గొని ఉచితంగా 3000/- వేల రూపాయలు విలువగల బి.ఎం.డి. పరీక్షలు, మందులతో పాటు మోకాలి నొప్పి , తుంటి నొప్పి ఇతర ఎముకల , కీళ్ళ సమస్యలు ఉన్నవారికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ అందించారు . సుమారు 500 మందికి పై



చిలుకు పాల్గొన్నారు . ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నుండి పసుమర్తి శ్రీనివాస రావు ప్రెసిడెంట్ వీసీ ఖమ్మం , వెచ్చ కృష్ణ మోహన్ సెక్రటరీ వీసీ ఖమ్మం , బూర్గుల యస్వంత్ రాజీవ్ ట్రేసరర్ వీసీ ఖమ్మం , వాసవి క్లబ్ గాంధీ చౌక్ నుండి బోనగిరి సురేఖ ప్రెసిడెంట్ వీసీ గాంధీ చౌక్ , వేముల లత సెక్రటరీ వీసీ గాంధీ చౌక్ , ధన్నారపు లక్ష్మి భవాని ట్రేసరర్ వీసీ గాంధీ చౌక్ , వెచ్చ వీణ , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ జగన్ , గుంటుపల్లి దివాకర్ గుప్తా , వెచ్చ హరిబాబు. దాస శ్రీనివాసరావు , బుర్ల పుల్లారావు , ఆకుల సతీష్ , కాజా వెంకటేశ్వర్లు కాకరపర్తి సూర్యం. గన్నారపు నాగేశ్వరరావు., కొంకి మల్ల మృత్యుం జయరావు , విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## కొండెక్కిన కోడి, దిగింది వంద రూపాయలు తగ్గిన చికెన్ రేటు

### – కిలో 270 కి, బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ మధ్యకాలంలో పౌల్ట్రీ కోడి మాంసం రేటు గణనీయంగా పెరగడంతో చికెన్ ప్రియులకు ఇది పెద్ద ఇబ్బందిగానే మారింది. అంతగా కొండెక్కిన కోడి రేటును చూసి అయ్యో అంటూ తినకుండా మానుకున్న రోజులు ఉన్నాయి. ఇక ఇప్పుడిప్పుడే కొండెక్కిన కోడి రేటు మాత్రం మెల్లగా దిగి వస్తుంది. ప్రస్తుతం చికెన్ రేటు మార్కెట్లో రూ 270 లు కిలోగా అమ్మకాలు జరుగుతున్నాయి. – ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, కోళ్ల పెంపకం, లభ్యతను బట్టి ధరలు చికెన్ లవర్స్ కు ఇది నిజంగా గుడ్ న్యూసే. గతవారం భారీగా పెరిగిన చికెన్ ధరలు. ఈ వారం అమాంతం తగ్గిపోయాయి. మార్చి నెల ఆరంభంలో కిలో చికెన్ ధర రూ.360- రూ.400 పలికింది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో కోళ్లు చనిపోవడం, వాటి దాణా ఖర్చులు పెరగడంతో కోళ్ల ఫారమ్ల యజమానులు ధరలను పెంచారు. ఇదే సమయంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు కూడా ఉండటంతో చికెన్ కు గిరాకీ ఏర్పడింది. వెరసి స్కిన్ లెస్, నార్మల్ చికెన్ ధర కూడా ఆల్ టైమ్ రికార్డుకు చేరింది. గతవారం కేజీ చికెన్ ధర ఏకంగా రూ.400కు చేరడంతో చికెన్ ప్రియులంతా సీ ఫుడ్ వైపు మళ్లారు. వారంరోజుల తర్వాత కిలో చికెన్ రేటు ఏకంగా రూ.100 వరకూ తగ్గింది. హైదరాబాద్ లో నేడు స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.270గా ఉండగా అటు వరంగల్ లోనూ అదే ధర కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ లోని అమలాపురంలో మాత్రం రూ.300-350 పలుకుతోంది. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, కోళ్ల పెంపకం, లభ్యతను బట్టి ధరలు మారు తుంటాయని వ్యాపారస్తులు తెలిపారు.

## పీఆర్సీ ఇంకెప్పుడు

## సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాటలు అసమంజసం, ప్రమాదకరం

**:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)**

**రాజేంద్రనగర్ మండలం అధ్యక్షులు బాలకృష్ణ మదగని.**



రాజేంద్రనగర్,మార్చి 29(నేటి శుభోదయ):ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం రాగానే కొత్త పీఆర్సీని ప్రకటించి ఆరు నెలల్లోగా సిఫారసులను అమలు చేస్తానని హామీ ఇచ్చారు.కానీ నేటివరకు ఆ సిఫారసులు కమిషన్ నుంచి తెప్పించుకోలేదు ప్రమాదకరం:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)రాజేంద్రనగర్ మండలం అధ్యక్షులు బాలకృష్ణ మదగని హెచ్చరించారు.పైగా మొదటి వాయిదా ఏప్రిల్ 2024 నుంచి అక్టోబర్ 24 వరకు,రెండవ వాయిదా అక్టోబర్ 24 నుంచి 2026 మార్చి 31 వరకు2026 మార్చి నుంచి 2026 సెప్టెంబర్ 30 వరకు ముచ్చ టగా మూడోసారి వాయిదా వేసి ఉపాధ్యాయ,ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేశారని ఆయన తెలిపారు.వాస్తవానికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు వేతనా లను స్థిరీకరించి,తాజాగా వేతనాలను సవ రించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు,వేతన సవ రణ సంఘం సిఫారసులు చేయాల్సిన అవసరం ఉంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వేతన సవరణ సంఘం ప్రతి పాదించే పీఆర్సీ తాజా ద్రవ్యోల్బణం,ఐదేండ్లలో ధరల స్థిరీకరణ,సూచికను పరిశీలించాలని ఆయన తెలిపారు.గత పీఆర్సీ నివేదికలను పరిశీలించి,లోపాలను సవరించి,వేతన సవరణ తేదీ నాటికి ఉన్న మూలవేతనం,కరువుభత్యం,ఫిట్మెంట్లను కలిపి,వచ్చిన మొత్తాలను తాజాగా మూలవేతనాలుగా మాస్టర్ స్కేల్,ఇంక్రిమెంట్లు శాస్త్రీయంగా ప్రతిపాదించాల్సిన ఆవశ్యకత కమిటీకి ఉంటుందని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఆర్ బిశ్వాస్ చైర్మన్ గా 2018లో మే 18న మొదటి పీఆర్సీ కమిటీని కేసీఆర్ సర్కార్ ఏర్పాటు చేసిందన్నారు.2021నుంచి 43శాతం ఫిట్మెంట్తో పీఆర్సీని అమలు చేసింది.ప్రభుత్వంపై ఏడాదికి రూ.12,595 కోట్ల అదనపు భారం పడినా,కరోనా కష్టాలు వెంటాడినా రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధ్యాయ,ఉద్యోగుల పాత్రను గుర్తించి అంతటి భారాన్ని కూడా భరించే దుకు సిద్ధపడింది.మొదటి పీఆర్సీ గడువు 2023 జూన్ 30తో ముగిసింది.2023 జూలై1నుంచి రెండో పీఆర్సీ ఇవ్వాల్సి ఉన్నది.కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ 2023 అక్టోబర్ 2న రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఎన్. శివశంకర్ను చైర్మన్ గా వేతన సవరణ సంఘాన్ని నియమించిందని ఆయన తెలిపారు.ఆరు నెలల్లోగా రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించిందని అన్నారు.అనేక పర్యాయాలు చర్చించి ఉద్యోగ సంఘాల నుంచి ప్రతిపాద నలు స్వీకరించిందని సూచించారు.సుదీర్ఘ కసరత్తు తరువాత పీఆర్సీ నివేదిక సిద్ధమైంది.రిపోర్టును సమర్పించేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతి కోరారు.ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడుస్తున్నా పీఆర్సీ నివేదికను తెప్పించుకోకుండా,దానిని అమలు చేయకుండా బీఆర్ఎస్ సర్కార్ను ఆడిపోసుకొని,పబ్బంగడు పుకోవాలని అనుకోవడం దుర్మార్గం అని ఆయన హెచ్చరించారు.సెప్టెంబర్ 2026 వరకు పీఆర్సీ నివేదికను వాయిదా వేయడం సరైన పద్ధతి కాదు అని ఆయన తెలిపారు.వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన సూచించారు.తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించుకొని ఐదు శాతం ఐఆర్ తో పాటు 40శాతం ఫిట్మెంట్ 2023 జులై 1 నుంచి అమలు చేయాల్సిన బాధ్యత ఎంతో ఉన్నదని ఆయన అన్నారు.ఈ విషయంలో జాప్యం చేస్తే ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్ల నుంచి తీవ్ర నిరసనను చవిచూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదిలావుండగా,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచాలంటేనే జంకుతున్నారు.ఒకసారి ‘నన్ను కోసినా పైసలు లేవు అని,మరొక సారి మీకు జీతాలు పెంచి ఉప్పు,పప్పు,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచాలా? లేక రైతు భరోసా,కల్యాణ లక్ష్మి పథకాలు,సామాజిక పెన్షన్లు తగ్గించాలా?‘.అంటూ ఉద్యోగ ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు.సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాటలు అసమంజసం, ప్రమాదకరం అని హెచ్చరించారు.

## ఏకగ్రీవమైన టీఎన్జీవో రాష్ట్ర సంఘం ఎన్నికలు

**– అధ్యక్షునిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఏం.హుస్సేనీ ముజీభ్ లు ఏకగ్రీవశీ**

**– ఉద్యోగులకు అండగా ఉంటాం**

**– సమస్యల పరిష్కారమే ఎజెండా**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల పక్షాన నిలబడి వారిసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే ఏకైక లక్ష్యమని టిఎన్జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం అయన యావత్ రాష్ట్ర సంఘశీ భాద్యులు, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన నిలబడి పోరాడేందుకు వెనక్కు వచ్చేప్రసక్తి లేదన్నారు. వారి సమస్యలే ఏకైక ఎజెండా అని అయన పేర్కొన్నారు. టీఎన్జీవో రాష్ట్ర సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలీ లోని బి టి ఎన్ జి ఓస్ హౌసింగ్ సొసైటీ కార్యాలయ ఆవరణలో జరిగాయి. వీటిలో ఎన్నికల అధికారిగా సుగుణాకర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి సురేష్ వ్యవహరించారు. సింగిల్ సెట్ నామినేషన్ దాఖాలు కావడంతో రాష్ట్ర కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనది. దీన్ని ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు.

### - రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీశ్వర్, ముజీబ్

టిఎన్జి ఓస్ రాష్ట్ర సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్ లో జరిగాయి. వీటిలో నూతన అధ్యక్షునిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం గచ్చిబౌలీలోని భాగ్యనగర్ హౌస్ బిల్డింగ్ సోసైటీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ సెట్ నామినేషన్ వచ్చినందున వారిరువురితో పాటు మొత్తం 17 మందితో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి కొణిదెల శ్రీనివాస్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, మరో కార్యదర్శి గంగవరపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### -- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు దక్కిన పదవి

టీఎన్జీవోస్ రాష్ట్ర సంఘానికి నూతనంగా జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పదవి దక్కింది. ఆదివారం గచ్చిబౌలీ లో భాగ్యనగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో కార్యాలయంలో జరిగిన టిఎన్జీ ఓస్ కేంద్ర సంఘం ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నుండి ఒకరికి స్థానం దక్కింది. గత కమిటీ లో కేంద్ర కార్యదర్శి గా పనిచేసిన సంఘం సీనియర్ నాయకులు జిల్లాకు చెందిన జడ్ ఎస్ జయపాల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సంఘ ప్రతిపాధనలతో కేంద్ర సంఘం ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 19 మందితో ఎన్నికైన కేంద్ర సంఘం లో జిల్లాకు ప్రతినిధ్యం లభించడం పట్ల హర్షం వ్యక్తంఅవుతోంది .దీంతో కేంద్ర సంఘంలో జిల్లాకు సముచిత స్థానం కల్పించినట్టాయిందని యూనియన్ నేతలు పేర్కొటున్నారు.

### - కృతజ్ఞతలు

నాకు టిఎన్జీ ఓస్ కేంద్ర సంఘంలో స్థానం కలిపించడం పట్ల జడ్ ఎస్ జయపాల్ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకముంచి నాకు అప్పగించి భాద్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు. ఉమ్మడి జిల్లా నుండి కేంద్ర సంఘానికి నన్ను సిఫార్సు చేసిన ఖమ్మం జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ కి, కార్యదర్శి కొణిదెల శ్రీనివాస్ కి,అసోసియెట్ అధ్యక్షులు దుర్గాప్రసాద్లకు కృత్తతలు తెలిపారు. అలాగే ఉమ్మడి జిల్లా నుండి కేంద్ర సంఘానికి నన్ను ఎంపిక చేసిన రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ కి ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ కి, తో పాటు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానీయనన్నారు. అడిష్టానం ఆదేశాల మేరకు పనిచేసి సంఘ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తానని పేర్కొన్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**– గ్రామీణ ప్రాంతాలలో విబి జి రాం జీ ద్వారా ఉపాధి కల్పించాలి**

**– సాగర్ నీటిని ఏప్రిల్ 30 వరకు విడుదల చేయాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిచి -మార్కెఫెడ్ ద్వారా మద్దతు ధర రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. మార్కెఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి మొక్కజొన్నలను కారుచౌకగా కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, రైతులు క్వింటాకు రూ.800 నుంచి రూ.1000 మేర నష్టపోతున్నారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం ఆదివారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. జాగర్లముడి రంజిత్ అధ్యక్షతన రెండవ రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గతేడాది మొక్కజొన్న లాభసాటిగా ఉండడంతో ఖమ్మం జిల్లాలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని ఆయన తెలిపారు. యాసంగి కోతలు కూడా ప్రారంభమయ్యాయని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎటువంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని సురేష్ కోరారు. అనేక పంటలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో వివిధ దశలలో ఉన్నందున నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఏప్రిల్ 30 వరకు నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారబంధి పెట్టిన రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఏప్రిల్ ఒకటి నుంచి 30 వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పేదలు పట్టణాలకు వలస పోతున్నారని విబి జి రాం జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలన్నారు. పనికి సంబంధించి హాజరు విషయంలో పలు రకాల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎటువంటి అభ్యంతరాలు లేకుండా నిరంతరాయంగా ఉపాధి కల్పించి తక్షణం వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని సురేష్ డిమాండ్ చేశారు. పార్టీ శత వసంతాల ముగింపు సభను విజయవంతం చేసినందుకు పార్టీ కార్యకర్తలకు, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థులు ఏకమై సిపిఐని దెబ్బతీయాలని ప్రయత్నం చేసినా ప్రజలు పార్టీకి అండగా నిలిచారని మరి కొన్ని స్థానాల్లో విజయం సాధించాల్సి ఉన్న వివిధ కారణాలతో ఓటమి చెందినట్లు సురేష్ తెలిపారు. పార్టీ నిర్మాణ కర్తవ్యాలపై దృష్టి సారించాలని గ్రామశాఖ నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు హేమంతరావు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్రెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులు పెన్ డౌన్, కెమెరా డౌన్ కు సిద్ధం

**ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల హక్కు సాధన కోసం ఎటువంటి పోరాటానికైనా టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం**

**అవసరమైతే పెన్ అండ్ కెమెరా డౌన్ కూడా చేపడతాం**

**అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**– జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం**

**– మోసపూరిత చర్యలను సహించేది లేదు**

**– జర్నలిస్టు రాంబాబు ఇండ్ల స్థలాల దీక్ష విరమణ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**హక్కుల కోసం పోరాడితే అపనిందలు మోపారు : రాంబాబు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండ్ల స్థలాలు జర్నలిస్టుల హక్కు, వాటి సాధన కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అవసరమైతే పెన్ అండ్ కెమెరా డౌన్ లు కూడా చేపడతామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం 14 రోజులుగా స్థానిక ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు ఆదివారం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. జర్నలిస్టుల సమష్టి ప్రయోజనాల కోసం సంఘటితంగా పోరాడుదామని ఖదీర్, శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందులను సైతం పక్కకు పెట్టి జర్నలిస్టుల సమష్టి ప్రయోజనాల కోసం రాంబాబు దీక్ష తలపెట్టడం అభినందనీయమని, జర్నలిస్టుల పక్షాన ముందుకు వచ్చి దీక్షకు కూర్చున్న తనకు తొలుత అండగా నిలుస్తామన్న సంఘాలు ఆ తర్వాత ముఖం చాటేయడం, వారి మోసపూరిత వైఖరికి నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ద్వారా పలుమార్లు ఇండ్ల స్థలాలు పొందిన వారు నిబంధనల ప్రకారం ఇప్పుడు మళ్లీ ఇండ్ల స్థలాలు రావని, రానీయరని తమ పదవులు, ప్రాపకం కోసం జర్నలిస్టులను పక్కదోవ పట్టించే చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. జర్నలిస్టుల ప్రయోజనాల కోసం సంఘాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతు కూడగడతామని, ఇండ్ల స్థలాలు సాధించేందుకు దశల వారీ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకూ ఉద్యమాలు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిస్తున్నట్లుగా న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను నమ్మిన ఓ యూనియన్, మరో యూనియన్ తో కుమ్మక్కై తన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం పట్ల మనోవేదనకు గురైనట్లు రాంబాబు పేర్కొన్నారు. తనను దీక్ష చేపట్టమని చెప్పిన జర్నలిస్ట్ సంఘాల నేతలు ఆ తర్వాత తాను చేస్తున్న దీక్షపై నిందలు వేసే విధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ నిర్మాణాత్మక సంఘంగా టీడబ్ల్యూజేఎఫ్ నికరమైన ఉద్యమాలు చేస్తోంది కాబట్టే తాను ఈ సంఘం తో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందుకే తాను ఇప్పటివరకు పని చేసిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్)కు, ఆ యూనియన్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నానని రాంబాబు ప్రకటించారు. తనకు ఆహ్వానం పలికి అక్కున చేర్చుకున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుబాటి మాధవరావు, జిల్లా కమిటీ సభ్యులు కూరాకుల గోపీ, ఎస్ కే జానీపాష, నలుబోల మధుశ్రీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, కెమెరామన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, భూక్యా గణేష్, అర్షద్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## జూ చరిత్రలో తొలిసారి హనీ బ్యాడ్జర్ (రాటెల్)ను దత్తతకు స్వీకరించిన వైద్య విద్యార్థి రెహాన్



నేటి శుభోదయ ప్రతినిధి తెలంగాణ/ రాజేంద్రనగర్ : వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థి రెహాన్ ప్రకాష్ తనవంతు ఉధాత చాటాడు. సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రెహాన్ ప్రకాష్ తన 20వ పుట్టినరోజు సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ , వాటి సంక్షేమం పట్ల గొప్ప సంజ్ఞను ప్రదర్శించారు. అందుకోసం ఆ విద్యార్థి తన తల్లిదండ్రులు జె. మురళీధర్, జ్యోతి తోపాటు స్నేహితుల తో కలిసి రూ.50 వేల చెక్కును డైరెక్టర్ జూ పార్క్ డా.సునీల్ ఎస్. హిరేమత్ కు అందజేసి ఆరు నెలల పాటు ఒక హనీ బ్యాడ్జర్ ను దత్తత స్వీకరించారు. ఈ సందర్భంగా రెహాన్ మాట్లాడుతూ తన తండ్రి అటవీ అధికారి కావడంతో తాను వన్యప్రాణుల సంరక్షణ, సంక్షేమంలో సహకరించాలనే ప్రేరణ కలిగిందన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ కేంద్రాలు, జంతుప్రదర్శనశాలలో అడవి జంతువులు



ఆలనా పాలనకు ప్రతి ఒక్కరు చేతన అందించాలని తాను కోరుకుంటున్నాను పేర్కొన్నాడు. ఈ సందర్భంగా డైరెక్టర్ సునీల్ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జె.రెహాన్ ప్రకాష్ మరియు అతని స్నేహితులు ఆరు నెలల పాటు హనీ బ్యాడ్జర్‌ను స్వీకరించడానికి ముందుకు రావడంతో పాటు నెహ్రూ జూలాజికల్ పార్క్, చరిత్రలో హనీ బ్యాడ్జర్‌ను దత్తకు స్వీకరించడం ఇదే తొలిసారి అని తెలిపారు. హనీ బ్యాడ్జర్‌ను రాటెల్ అని కూడా పిలుస్తారని, ఇది భారతదేశం, ఆఫ్రికా మరియు నైరుతి ఆసియాలో కనిపించే క్షీరదం రకానికి చెందిన రాత్రిపూట మాంసాహారీ అన్నారు .

## వీరాస్వామి ని పరామర్శించిన వడ్డెబోయిన నరసింహారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, గార్ల వీరస్వామి కాలుకి ప్రమాదవశాత్తు గాయం అయి, మోకాలు నొప్పితో బాధపడుతున్న వీరస్వామిని ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు పరామర్శించారు. ఆరోగ్య విషయాలు తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు, వడ్డెబోయిన నరసింహారావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి, నాగిశెట్టి రాధాకృష్ణ, డివిజన్ నాయకులు కందికొండ శ్రీను, గార్ల వెంకన్న, గార్ల శీను, గార్ల మునెమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్లో మరణించిన వృద్ధురాలు, గార్ల ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు కూడా ఓదార్చడం జరిగింది.

## కీర్తి శేషులు పొదిల విజయలక్ష్మికి నివాళి అర్పించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ మాతృమూర్తి ముదిగొండ మండలం ఖానాపురం మాజీ సర్పంచ్ పొదిల విజయలక్ష్మి అనారోగ్య కారణాలతో చనిపోయారు. ఆనాడు అందుబాటులో లేని కారణంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాలేకపోయారు. ఆదివారం ఖమ్మం చర్చి కాంపౌండ్ నందు ఉన్న పొదిల రవికుమార్ ఇంటికి వెళ్ళి వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం వారి తండ్రి పొదిల దేవేంద్రనాథ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు.

## పోరాటాలతోనే హక్కుల సాధన

### శ్రావణ కుమార్,తపాలా ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి




ఖమ్మం, నేటి శుభోదయ ::: పోరాటాలతోనే హక్కులు సాధ్యం అని సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం తపాలా ప్రధాన కార్యాలయం (హెడ్ ఆఫీస్ ) నందు ఏలూరి శ్రీనివాసరావు, వై సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వై వార్షిక మహాసభ లో ఎన్ ఎఫ్ పి ఈ రాష్ట్ర కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించక పోగా పనిభారాన్ని మోపుతూ, సంక్షేమ పథకాలు అమలుచేయకుండా మీనమెషాలు లెక్కబేడుతుందని ప్రశ్నించే గొంతులకు సంకెళ్లతో బంది స్తున్నారని పేర్కొన్నారు. సభను ప్రారంభిస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం, రాష్ట్ర మాజీ అధ్యక్షులు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న ఉద్యోగులపై నిరంకుశంగా, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుంది ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నత స్థాయి న్యాయస్థాన తీర్పులను అమలు చేయడం లేదు ఇది ఉద్యోగులను తీవ్ర నిరాషకు గురిచేస్తోందని అందుకే హక్కుల సాధించ బడాలంటే ఉద్యమాలు, పోరాటాలు అనివార్యమని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర నాయకులు మహేందర్, మధుసూధన్ రావు, ఎస్ వి రావు, మాజీ నాయకులు రామశాస్త్రి, నాగేశ్వర్ రావు, గ్రామీణ తపాలా రాష్ట్ర కార్యదర్శి జయరాజు, ఖాజామోహినుద్దీన్, మోలాలి, రాజ్యాలక్ష్మి, సు బెదాబేగం, మాట్లాడి పనిగంటల కన్నా ఎక్కువ సమయం చేయడం జరుగుతుందని వాపోయారు. ఇంకా జిల్లా సూపరిండేశేట్ వి వీరభద్ర స్వామి, పోస్టుమాస్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమపరిధిలో గల పరిష్కా రమయ్యే సమస్యలు తీర్చడానికి ఎప్పుడు మీకు మేము సిద్ధంగా వున్నామన్నారు. పోస్టుమెన్ సంఘానికి అధ్యక్షులు గా వై సత్యనారాయణ, కార్యదర్శి పెరుగు నాగేశ్వరరావు, క్లాస్ 3 యూనియన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, కార్యదర్శి బందేల నాగరాజు కోశాధికారి బి రవీందర్ లను సభ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# సత్తుపల్లిలో విషాదం ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతు

సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సరదాగా ఈతకు వెళ్దామని వెళ్లిన ఆ బాలుర ఆశలు నీటిలోనే కలిసిపోయాయి. క్వారీ గుంతలో ఈతకు దిగి ఇద్దరు బాలురు గల్లంతైన ఘటన సత్తుపల్లి పట్టణ శివారులో తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన శివ (13), నాగబాబు (14) ఆదివారం మధ్యాహ్నం సమయంలో స్థానిక మెట్టాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న క్వారీ గుంత వద్దకు ఈత కోసం వెళ్లారు. అక్కడ నీటి లోతును సరిగ్గా అంచనా వేయలేక లోపలికి దిగారు. అయితే లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు నీట మునిగి గల్లంతయ్యారు.

### - రంగంలోకి అధికార యంత్రాంగం

విషయం తెలుసుకున్న వెంటనే సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శరిహనా కమల్ పాషా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని



సమీక్షించారు. ఆమె ఆదేశాల మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వార్డ్ కౌన్సిలర్లు జగన్నాథం శీను, శరత్ చంద్ర హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ప్రస్తుతం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

### -కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్న రిహన కమల్ పాషా, బాలుర తల్లిదండ్రులు, బంధువులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో ఎన్టీఆర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## రాజేంద్రనగర్‌లో 'మహిళా జన గర్జన,

కాంగ్రెస్,బీజేపీలపై నిప్పులు చెరిగిన ప్రియాంక కక్కర్.

సొంత ఆస్తుల కోసమే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మార్పు.

పేదల ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోం:మూసి ప్రక్షాళనపై హెచ్చరిక.

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ప్రజల సమస్యలు పట్టవు:ప్రియాంక కక్కర్.



రాజేంద్రనగర్,మార్చి 29(నేటి శుభోదయ):ఆమ్ ఆద్మీ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హ్యాపీ హోమ్స్‌లో "మహిళా జన గర్జన" సభ అత్యంత ఉత్సాహంగా జరిగింది.పార్టీ రాష్ట్ర వర్కింగ్ కన్వీనర్ హేమ జిల్లోజు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ..కాంగ్రెస్,బీజేపీ తీరుపై,స్థానిక సమస్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీరుపై "రాజేంద్రనగర్ ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపిస్తే,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన సొంత ఆస్తులను కాపాడుకోవడానికే కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇది ప్రజల ఓటును అవమానించడమే.ప్రజలను మోసం చేసే ఇలాంటి నాయకులకు ఓటు వేయడం అవసరమా?" అని ప్రశ్నించారు.మూసి ప్రక్షాళన-పేదల ఇళ్ల కూల్చివేత,రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూసి ప్రక్షాళన పేరుతో వెయ్యికి పైగా పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు."ప్రజలకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించకుండా ఇళ్లను కూలిస్తే సహించబోము" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీజేపీ ఎంపీపై విమర్శలు.."బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన తర్వాత ప్రజలను విస్మరించారు.కేవలం కులాలు,మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారు తప్ప,ప్రజల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలలాగా పనిచేసే దమ్ము బీజేపీ నేతలకు లేదు" అని ఎద్దేవా చేశారు.స్థానిక సమస్యలు-కాంగ్రెస్ వైఫల్యం: రాజేంద్రనగర్‌లో రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దుయ్యబట్టారు.ఢిల్లీ తరహాలో ఇంటింటికీ ఉచిత నీరు అందిస్తామన్న కాంగ్రెస్ మాట తప్పిందని,కనీసం నీటి సరఫరాను కూడా మెరుగుపరచడంలో విఫలమైందని విమర్శించారు.విద్య,వైద్యం,భద్రత..రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవని,రైతులకు ఎరువులు అందడం



లేదని మండిపడ్డారు."ఢిల్లీ, పంజాబ్ తరహా సుపరిపాలన తెలంగాణలో రావాలంటే ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరించాలి" అని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కన్వీనర్ బుర్ర రాముగౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కెఆర్ అన్సారీ,కోశాధికారి మహమ్మద్ సోహెల్,జాయింట్ సెక్రటరీ హైదర్,జాయింట్ ట్రెజరర్ జావేద్ షరీఫ్,కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాల బ్లడ్ అచ్చుకు మెగా కుటుంబం ఘన సన్మానం

నేటి శుభోదయ నంద్యాలమార్చ్ 29 :నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ):మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లాకు చెందిన 'బ్లడ్ అచ్చు'కు అరుదైన గౌరవం దక్కింది. నంద్యాల జిల్లా అంతటా నిరంతరం రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతగా నిలుస్తున్న అచ్చు సేవలను గుర్తించిన మెగా కుటుంబ సభ్యులు, ఆయన్ని వేదికపై ఘనంగా సన్మానించారు. మెగాస్టార్ చిరంజీవి గారి కుమార్తె సుస్మిత గారు, చిరంజీవి గారి సోదరి డాక్టర్ మాధవి గారు మరియు అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామి నాయుడు గారు స్వయంగా అచ్చుకు అవార్డును అందజేసి అభినందించారు. సేవా దృక్పథంతో నంద్యాల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టిన అచ్చును ఈ సందర్భంగా మెగా అభిమానులు మరియు జిల్లా ప్రముఖులు కొనియాడారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడ తెలుగుదేశం పార్టీ

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-గుడివాడలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి... టిడిపి జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే

-పార్టీ ఆవిర్భావ దినోత్సవం మన ఇంటి పండుగ.

-సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళ' న్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నాం

-యుగ పురుషుడు ఎన్టీఆర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్నాం

గుడివాడ మార్చి 29( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ అని ఆయన పేర్కొన్నారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము గజమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాము టిడిపి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూఎతెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అని నినదించిన అన్నా ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే రాము 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని సీనియర్ టిడిపి కార్యకర్తలను ఎమ్మెల్యే రాము, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గోర్జి సత్యనారాయణ,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పావతి,మజ్జాడ నాగరాజు, గుడివాడ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,పార్టీ నాయకులు సాంబశివరావు, యార్లగడ్డ సుధారాణి,తెలుగు మహిళలు, తెలుగు యువత, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం

నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరితెలుగుదేశం పార్టీ నేడు ఆవిర్భావం రోజున పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీకి వెన్నంటే ఉన్న సీనియర్ నాయకులను నగిరి శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ గాలి భాను ప్రకాష్ గారు నగిరి పట్టణ నడిబొడ్డున ఎన్టీఆర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన స్టేజి నందు ప్రత్యేక ఆహ్వానం పలికి వారికి సన్మానం చేశారుపార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన నాయకులను కార్యకర్తలను పార్టీ మరిచిపోదని గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని కష్టాల్లో ఉన్న ప్రత్యేక కార్యకర్తను ఆదుకుంటారని శ్రీ గాలి భాను ప్రకాష్ గారు తెలిపారుమొదటగా ఎన్టీఆర్ కి పుష్పమాలవేసి ఘన నివాళులు అర్పించారు తదుపరి కేకులు కట్ చేసి అందరికీ పంచారు కార్యక్రమం అనంతరం నగరి పట్టణ పార్టీ కార్యాలయంలో సహపంతి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షు, కార్యదర్శులు, కౌన్సిలర్లు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

నే టి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి: ఈ రోజు నగరి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ యూనియన్ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు విజయ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ప్రభుత్వం చర్చల సందర్భంగా జీతాలు పెంచుతామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు స్పందించలేదు . శ్రీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణిగారు అంగన్వాడి యూనియన్ నాయకులతో చర్చల సందర్భంగా ప్రధానంగా అంగన్వాడీలకు వేతనాలు పెంపు విషం గౌరవ ముఖ్యమంత్రివర్యులు తోటి మాట్లాడి వేతనాల పెంచడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియజేశారు. అయినా ఇంత వరకు వేతనాలు పెంచలేదు . అలాగే ప్రభుత్వం ప్రకటించిన గ్రాడ్యుటీకి గైడ్లైన్స్ రూపొందించి అమలు చేస్తామని, పెండింగ్ లో ఉన్న మినీ వర్కర్లను మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామని, అంగన్వాడీలకు పిఆర్సి , పీఎఫ్ ఈఎస్ఐ, అమలు చేయడానికి పరిశీలిస్తామని తెలియజేశారు . కాపున ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి వేలన్ అంగన్వాడి వర్కర్స్& హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం సంఘం నాయకులు కస్తూరి విజయ శివగామి శోభ లక్ష్మి రాజకుమారి పాల్గొన్న అంగన్వాడి నాయకులు.

## కృష్ణాజిల్లావ్యాప్తంగా పోలీసుల మెరుపు దాడులు

వందమందికి పైగా జూదగాళ్లను అదుపులోకి తీసుకున్న జిల్లా పోలీసులు

మచిలీపట్నం, మార్చి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జిల్లాలోని వందమందికి పైగా క్రికెట్ బెట్టింగులు, పేకాట శిబిరాలు, కోడిపందాల నిర్వాహకులను కృష్ణాజిల్లా పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు.మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ సబ్ డివిజన్... గన్నవరం సర్కిల్ పరిధిలో.... జిల్లా పోలీస్ యంత్రాంగం దాడులు చేపట్టింది. అదుపులోకి తీసుకున్న వారిలో పలువురుపై బైండోవర్ కేసులు పెట్టనున్నట్లు సమాచారం. కొద్దిసేపట్లో పూర్తి వివరాలు వెల్లడించనున్న జిల్లా పోలీసులు.గుడివాడలో ఐదుగురి బైండోవర్. స్థానిక టిడ్కో కాలనీ ప్రాంతంలో గతంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ క్రికెట్లో ఎలాంటి పందేలు జరగకుండా ఉండేందుకు గుడివాడ రూరల్ ఎస్ఐ ఎన్. చంటిబాబు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కలిపిండి శివ(మషాల శివ), నూకారపు భాను ప్రసాద్, మండాది కనక మహేష్, బోయిన కృష్ణ అజయ్, మామిడి కిరణ్ ను అదుపులోకి తీసు కుని తహసీల్దారు కోర్టులో బైండోవర్ చేశారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి క్రికెట్ బెట్టింగ్లు, జూదాలకు పాల్పడకుండా 6 నెలల పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటామని వారి నుంచి రూ. లక్ష వ్యక్తిగత పూచీక త్తును తీసుకుని విడుదల చేశారు.

## మీకోసం మేమున్నాం సభ్యుల అద్భుత ఆలోచన

వెనువెంటనే 7 అడుగుల గొడుగులు పంపిణీ!...

వెన్నంటిఉన్న దాతలకు పేరు పేరునా కృతజ్ఞతలు!...

మేమున్నాం టీశీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్!...

వి.ఆర్.పురం,(చర్ల)మార్చి(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రతీవారం చర్లలోజరిగే ఆదివారం,సంతలో చిరువ్యాపారులు/ వీధివ్యాపారస్తులు ఎండతాపానికి విలవిలాడిపోవఢం,నిలువనీడకు కూడా నోచుకోకపోవడం కడుసోచనీయమని మీకోసం మేమున్నాం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయంపై మీకోసం మేమున్నాం టీం సభ్యుల దృష్టికి వచ్చిన వెంటనే,దీనికి పరిష్కారంగా 50/60 సంవత్సరములు నిండిన మహిళా వ్యాపారులకు 7 అడుగుల వెడల్పుఉన్న నీడగొడుగులను,ఉచిత పంపిణీ చేద్దామనే ఉద్దేశంతో ఫండ్ రైజింగ్ పోస్టుపెట్టడం జరిగిందని వివరించారు.ఒక్కో గొడుగుకు - 700/-రూపాయల చొప్పున - వితరణలు సేకరించి మొదటి విడతగా తెప్పించిన 8 గొడుగులను,ఈరోజు అనగా ది. 29.3.2026 - ఆదివారం రోజున లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని,తెలిపారు.ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్, మాట్లాడుతూ,గత8సంవత్సరాలుగా చర్లమండల ప్రజలకు విస్తృత సేవలు అందించడంలో సంస్థ ముందువరుసలో పయనిస్తుందని, సుమారు1 కోటి రూపాయల వితరణలను సేకరించి,సుమారు 1,80,000 "మంది" లబ్ధిదారులకు సేవలందేలాకార్యక్రమాలు చేశామని తెలిపారు.ప్రస్తుతం సంతలోవ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు లబ్ధిచేకూరేలా ఈనీడగొడుగులను పంపిణీ చేస్తూన్నామని తెలిపారు. అలాగే మిగిలినవ్యాపారులకు కూడా రాబోవుసంతలో ఈగొడుగులను ఉచిత పంపిణీ చేసేకార్యక్రమం ఉంటుందని వివరించారు.మేము చేసేప్రతి సేవా కార్యాక్రమానికి వెన్నంటి నడిపిస్తున్నదాతలందరికీ పేరు పేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మన్నేపులి శ్రీనివాసరావు,చింతా రామ్మోహన్ మాష్టారు,బి.వి ప్రతాప్, చింతలపాటి అశోక్,కొమ్మి నాగేశ్వరరావు,దొడ్డి తాతారావు, చింతలపూడి లక్ష్మీ,కుప్పాల నిరంజన్,ఎన్నమూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రీజియన్ చైర్మన్ లయన్ గంగాధర్ రావుకి ఘనంగా సన్మానాలు

- అత్యంత వైభవంగా లయన్స్ క్లబ్ రీజియన్

-2 ఆధ్వర్యంలో 'పుష్ప ధరహాసం' ప్రాంతీయ సదస్సు.

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);స్థానిక లయన్ మాతురి రంగారావు లయన్స్ డిస్ట్రిక్ట్ 316దీ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూట్‌లో లయన్స్ క్లబ్ రీజియన్-2 ఆధ్వర్యంలో 'పుష్ప ధరహాసం' ప్రాంతీయ సదస్సు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మన సరస్వతి విద్యా నికేతన్ స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ రీజియన్ ఛైర్మన్ లయన్ పెనకాటి గంగాధరరావు అధ్యక్షత వహించారు. వారు నిర్వహించిన సదస్సుకు వారి ధర్మపత్ని పేరుతో పుష్పదరహాసం అని నిర్వహించడం ప్రశంసనీయం.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎర్రా వేణుగోపాల రాయుడు విచ్చేశారు. గౌరవ అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్, సీనియర్ అడ్వకేట్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రీజియన్ ఫస్ట్ లేడీ, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ శ్రీమతి పెనకాటి పుష్పాంజలి గారు జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా స్టేజ్ పైన పలువురు ప్రముఖులు లయన్ క్లబ్ సేవలను, సామాజిక బాధ్యతలను కొనియాడారు.లయన్ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్ (ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ చిట్నీడి శ్రీనివాసు (ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ పి. ఉమామహేశ్వరరావు (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ దాసరి తిరుమలరావు (కీనోట్ స్పీకర్) లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ (గౌరవ ఆహ్వానితులు) వీరందరూ తమ ప్రసంగాల ద్వారా క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. మండపేట, రాజమండ్రి, ధవళేశ్వరం మరియు వివిధ లయన్స్ క్లబ్స్ నుండి ప్రముఖుల లయన్ గంగాధర్ రావుని పూలమాలలు, శాలువాలతో అత్యంత వైభవంగా సత్కరించారు.సదస్సులో భాగంగా బ్యానర్ ప్రజెంటేషన్, అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగాయి. రాజమహేంద్రి సంస్కృతి లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చింది. రీజియన్-2 పరిధిలోని పలువురు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, స్పెషల్ ఇన్వైటీలు మరియు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం సహఫంక్తి భోజనంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన టీడీపీ

నేటి శుభోదయ - వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని నాయకులు అన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29, 1982న స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు ఎన్టిఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడుఆవిష్కరించారు.భారతదేశంలో అత్యధిక కార్యకర్తలతో నిలిచిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అనంతరం ఎన్టిఆర్ జలాశయం స్థూపం వద్ద ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూపార్టీ ఏర్పడిన కొద్ది నెలల్లో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలు ఢిల్లీ పాలకుల అహంకారాన్ని సైతం తగ్గించేలా ప్రజల తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని విజయవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. ఇటీవల అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయడం ద్వారా రాష్ట్రానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చిందని, దీనివల్ల ప్రజలు మరియు పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620